

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నాయకత్వంలో పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగ కల్పనలో అధికారిక రికార్డులే విజయాలకు నిదర్శనం. వైసీపీ ఐదేళ్ల పాలనలో తీసుకొచ్చిన పరిశ్రమలు, ఆకర్షించిన పెట్టుబడులు, కల్పించిన ప్రైవేట్ ఉద్యోగాలపై ఇప్పటికీ సమాధానం లేదు.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



సోమవారం 21.09.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 151 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# గ్రే గ్రోత్‌కు స్వస్తి.. గ్రీన్ గ్రోత్‌కు నాంది

## అభివృద్ధి ఆగకూడదు.. పర్యావరణానికి గాయం చేయకూడదు

## బెంగళూరులో 'ది ఎర్త్ సెంటర్' ప్రారంభోత్సవంలో చంద్రబాబు







**బెంగళూరు, సెప్టెంబర్ 20 (జర్నలిస్ట్ ఫైల్) :** ప్రకృతికి ప్రాధాన్యమిస్తూ, భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి సాగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. బెంగళూరులోని వైట్‌ఫీల్డ్‌లో నిర్మించిన ది ఎర్త్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో కలిసి సీఎం చంద్రబాబు ది ఎర్త్ సెంటర్ భవనాన్ని ప్రారంభించారు. ప్రకృతి, సాంకేతికత, ఆధునిక పని వాతావరణాన్ని సమన్వయం చేస్తూ ది ఎర్త్ సెంటర్‌ను రూపొందించారు. సుస్థిర నిర్మాణం, ప్రకృతి అనుసంధానం, రీ-సైకిల్ చేసిన పదార్థాల వినియోగం వంటి అంశాలకు ఈ భవనంలో ప్రాధాన్యం ఇచ్చారు. ఈ భవన ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కాంక్రీట్ జంగిల్స్ నుంచి పర్యావరణ హిత నిర్మాణాల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రే గ్రోత్ నుంచి గ్రీన్ గ్రోత్ వైపు అడుగులు వేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వనరులను అధికంగా వినియోగించే భవనాలు కాకుండా.. వనరులను తెలివిగా వినియోగించేలా నిర్మాణాలు చేపట్టాలన్నారు. భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ అభివృద్ధి సాగాలని సీఎం స్పష్టం చేశారు. అభివృద్ధి ఆగకుండా... పర్యావరణానికి గాయం చేయకుండా వినూత్న ఆలోచనలతో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

**పర్యావరణ సమస్యలను ఇప్పటికే ఎదుర్కొంటున్నాం :** వాతావరణ మార్పులతో కలిగే దుష్పరిణామాలు భవిష్యత్తులో ఎదురయ్యే సమస్య కాదని.. ఇప్పటికే మన ముందున్న సవాలని సీఎం అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని సూచించారు. భవన నిర్మాణాల్లో నెట్‌జీరో విధానాన్ని అవలంభించాలని, సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని, నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అన్నారు. చెత్తను కంపోస్టుగా మార్చడంతో పాటు రీ-యూజ్ విధానాన్ని విస్తృతంగా అమలు చేయాలని చెప్పారు. వీటితోనే స్వచ్ఛ భారత్, స్వచ్ఛ కర్ణాటక, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాలను సాధించగలమన్నారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ది ఎర్త్ సెంటర్ నిర్మాణం జరిగిందని చంద్రబాబు చెప్పారు. ఇలాంటి పర్యావరణ హిత భవనాలకే భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రజల అవసరాలను తీర్చే క్రమంలో ప్రకృతి పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇప్పుడు నిర్మించే భవనాలే రాబోయే దశాబ్దాల్లో నగరాల వాతావరణాన్ని నిర్దేశిస్తాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. దశాబ్దాలుగా నగరాల అభివృద్ధి గ్రే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధారంగా సాగిందని సీఎం పేర్కొన్నారు. ఇకపై గ్రీన్ గ్రోత్, సర్క్యులర్ గ్రోత్, రీజెనరేటివ్ గ్రోత్ విధానాలు

2లో

## 'భారతీయం'లో లోకేష్ సందేశం



- **విద్యార్థుల్లో దేశభక్తి.. సేవాభావంపై అవగాహన**
- **భారతమాతకు 108 మంత్రాలతో పుష్పాంజలి**

**కాకినాడ (జర్నలిస్ట్ పైల్) :** కాకినాడ జిల్లా తిమ్మాపురంలోని ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన 'భారతీయం' కార్యక్రమంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదపండితులు మంత్రికి ఆశీర్వచనాలు అందించారు. సత్సంగంలో మంత్రి నారా లోకేష్‌కు చాగంటి కోటేశ్వరరావు వేద ఆశీర్వచనం అందించారు. కంచి కామకోటి పీఠం 68వ పీఠాధిపతి శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి (కంచి పరమాచార్య) రచించిన 'దేవుని స్వరం' పుస్తకాలను ఈ సందర్భంగా లోకేష్ కు బహుకరించారు. అనంతరం సత్సంగం సభ్యులతో మంత్రి ముచ్చటించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతతో పాటు దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించే కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

**వినూత్నంగా భారతమాతకు హారతులు :** కార్యక్రమంలో భారతమాతకు 108 మంత్రాలతో పుష్పాంజలి సమర్పించారు. భారతీయతను ప్రతిబింబించే శబ్దాలను, స్వరాలను మేళవించి 'వందేమాతరం' గీతాలాపనతో వినూత్నంగా భారతమాతకు హారతులు ఇచ్చారు. - 2లో...

## క్యాన్సర్‌పై 'జన్యు' పోరాటం

- **ఏపీలో తొలిసారి అధునాతన జన్యు పరీక్షలు**
- **గుంటూరు జీజీహెచ్‌లో ప్రయోగశాల**
- **రొమ్ము, ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులకు ఉచితంగా పరీక్షలు**
- **22న ప్రారంభించనున్న మంత్రి సత్యకుమార్ యాదవ్**



**అమరావతి (జర్నలిస్ట్ పైల్) :** ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా క్యాన్సర్ రోగులకు అధునాతన జన్యు పరీక్షలు అందుబాటులోకి రానున్నాయి. గుంటూరు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని నాట్కో క్యాన్సర్ సెంటర్‌లో 2 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ. 2.5 కోట్ల పెట్టుబడితో ప్రత్యేక జన్యు పరీక్షల ప్రయోగశాలను ఏర్పాటు చేస్తున్నారు. అవసరమైన పరికరాలు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయి. తొలిదశలో రొమ్ము, ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులకు పరీక్షలు నిర్వహించనున్నారు.

క్యాన్సర్ రోగుల నుంచి సేకరించిన నమూనాలను ప్రత్యేకంగా పరీక్షించి కణాల్లోని జన్యు మార్పులను గుర్తిస్తారు. మిగతా 2లో...

## స్థానిక ఎన్నికల బాధ్యత.. దుర్గేష్‌కు



**అమరావతి (జర్నలిస్ట్ పైల్) :** స్థానిక సంస్థల జనసేన ఎన్నికల ప్రచార కమిటీ సమన్వయకర్తగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

తనకు అప్పగించిన బాధ్యతను అత్యంత అంకితభావంతో నిర్వర్తిస్తానని కందుల దుర్గేష్ తెలిపారు. జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, క్షేత్రస్థాయి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడానికి అన్నిరకాలుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో, పార్టీ నాయకత్వం నిర్దేశించిన విధానాలకు అనుగుణంగా ప్రతి స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని కందుల దుర్గేష్ తెలిపారు.

## సచివాలయ ఉద్యోగులకు 'ఏఏఎస్'

- **2019, 2020 నియామకాల్లోని అర్హులకు ప్రయోజనం**
- **ప్రత్యేక గ్రేడ్ పోస్ట్ స్కేల్ వర్తింపు**
- **ఉద్యోగ సంఘాల విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూల నిర్ణయం**

**అమరావతి (జర్నలిస్ట్ పైల్) :** రాష్ట్రంలోని స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. ఆరేళ్ల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (ఏఏఎస్) అమలు చేయాలని ఆదేశించింది.

## జైశంకర్‌కు 'సర్' నోటీసులు



- **ఎస్ఐఆర్‌లో ఓటరు వివరాల పరిశీలన**
- **భార్య క్యోకోకూ నోటీసు.. పలువురు ప్రముఖులకూ వర్తింపు**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ పైల్) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ప్రముఖులకు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేస్తోంది. తాజాగా విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్, ఆయన భార్య క్యోకో జైశంకర్‌కు కూడా నోటీసులు అందాయి. గత ఎస్ఐఆర్ వివరాలతో ప్రస్తుత ఓటరు వివరాలను మ్యాపింగ్ చేయలేకపోవడమే ఇందుకు కారణంగా పేర్కొంటున్నారు. మిగతా 2లో...

## ఆసియా క్రీడల్లో భారత్‌కు అదిరే ఆరంభం!



- **తొలిరోజే రెండు రజతాలు**
- **షూటింగ్‌లో ఎలావెనిల్ ద్విపతకాలు.. క్రికెట్ ఫైనల్‌కు భారత్**
- **హాకీలో మహిళలు 19-0.. పురుషులు 13-1తో ఘన విజయం**

**నగోయా, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ పైల్) :** జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా జరుగుతున్న 20వ ఆసియా క్రీడల్లో భారత్ అదిరే ఆరంభం చేసింది. తొలిరోజే షూటింగ్‌లో రెండు రజత పతకాలు సాధించింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో ఎలావెనిల్ వలరివన్, సోనం మాస్కర్, విదర్శ వినోద్‌ల బృందం రజతం సాధించింది. అనంతరం వ్యక్తిగత విభాగంలోనూ ఎలావెనిల్ రజతం గెలిచి ఒకే రోజు రెండు పతకాలు తన ఖాతాలో వేసుకుంది.

**ఎలావెనిల్ ద్విపతకం :** మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో భారత బృందం 1898.0 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. మిగతా 2లో...

## మాస్కోపై డ్రోన్ల వర్షం!



- **దాడుల మధ్యే ముగిసిన రష్యా ఎన్నికలు**
- **1,600కు పైగా డ్రోన్లు అడ్డుకున్న రష్యా.. చమురు శుద్ధి కర్మాగారానికి నష్టం**

**మాస్కో, సెప్టెంబరు 20:** రష్యా పార్లమెంటరీ ఎన్నికల చివరి రోజున మాస్కో పరిసర ప్రాంతాలపై భారీ డ్రోన్ దాడి జరిగింది. ఉక్రెయిన్ నుంచి వచ్చినట్లు రష్యా అధికారులు చెబుతున్న ఈ దాడిలో 1,600కు పైగా డ్రోన్లను అడ్డుకున్నట్లు మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ వెల్లడించారు. ఇందులో సుమారు 450 డ్రోన్లు మాస్కో వైపు వచ్చినట్లు తెలిపారు.

## వైసీపీ ప్రచారాన్ని నమ్మొద్దు



- **డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయుల ఆవేదన**
- **"టెట్ రాయకుండా ఒక్కరికీ ఉద్యోగం రాలేదు"**
- **క్రీడలను రాజకీయాలకు వేదిక చేయొద్దన్న శివారెడ్డి**

**విజయవాడ, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ పైల్) :** మెగా డీఎస్సీ-2025లో స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులు తమపై వస్తున్న ఆరోపణలను ఖండించారు. రాజకీయ ప్రయోజనాల కోసం తమపై నిరాధార ప్రచారం చేయొద్దని కోరారు. ఈ మేరకు ఆదివారం విజయవాడలో స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. మిగతా 2లో...

## గ్రే గ్రోత్‌కు స్వస్తి.. గ్రీన్ గ్రోత్‌కు నాంది



(మొదటి పేజీ తరువాయి)

అవసరమన్నారు. స్వచ్ఛమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునేలా భవనాలను రూపొందించాలని సూచించారు. ప్రతి పైకప్పు ఒక పవర్ ప్లాంట్‌గా మారవచ్చు.. ప్రతి నీటి చుక్కను తిరిగి వినియోగించవచ్చు.. ప్రతి వ్యర్థ ప్రవాహాన్ని ఒక వనరుగా మార్చవచ్చు అని ముఖ్యమంత్రి అన్నారు. నీటిని, నేలను కాపాడటం అంటే సంపదను సృష్టించడమేనని చెప్పారు.

**వ్యవసాయంలోనే కాదు... అభివృద్ధిలోనూ ప్రకృతికే ప్రాధాన్యతివ్వాలి :** వ్యవసాయంలో జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని, అదే స్ఫూర్తి పట్టణాభివృద్ధిలోనూ అవసరమని సీఎం అన్నారు. 2030 నాటికి 500 గిగావాట్ల నాన్-ఫాసిల్ విద్యుత్ సామర్థ్యాన్ని సాధించాలనే జాతీయ లక్ష్యంలో ఆంధ్రప్రదేశ్ కీలక భాగస్వామిగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 165 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ప్రణాళిక చేస్తున్నామని చెప్పారు. అమరావతిని పర్యావరణ హిత నగరంగా తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు సైబరాబాద్‌ను అభివృద్ధి చేశానని గుర్తుచేశారు. ఇప్పుడు మరో చక్కటి నగరాన్ని నిర్మించే అవకాశం తనకు దేవుడు ఇచ్చారని చెప్పారు. ప్రకృతి, సాంకేతికత, ఆధునిక మౌలిక వసతులతో అమరావతిని భవిష్యత్ తరాలకు అనువైన నగరంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను గుర్తిస్తూ... పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ఈ ప్రాజెక్టును రూపొందించిన రఘువీర్ వీరమాచనేని, ప్రవీణ్ కుమార్, విస్టా స్పేసెస్ బృందం, వెంకటరమణన్ అసోసియేట్స్ ప్రతినిధుల్ని ముఖ్యమంత్రి అభినందించారు.

## ‘భారతీయం’లో లోకేష్ సందేశం

(మొదటి పేజీ తరువాయి)

**సైనిక సేవలను విద్యార్థులతో పంచుకున్న మాజీ సైనికుడు :** కార్యక్రమంలో మాజీ సైనికుడు డా. కిరణ్ కుమార్ భారత సైన్యంలో తాను అందించిన సేవలు, తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. దేశ రక్షణ కోసం ఆయన అందించిన సేవలను అభినందిస్తూ మంత్రి డా. కిరణ్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ మెమెంటోలు అందజేసి సత్కరించారు. భారతీయ సంస్కృతి, దేశభక్తి, సేవాభావం, సైనికుల త్యాగాల పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించేలా ‘భారతీయం’ కార్యక్రమం కొనసాగింది.

## సచివాలయ ఉద్యోగులకు ‘ఏఏఎస్’

(మొదటి పేజీ తరువాయి)

ఒకే పోస్టులో, ఒకే క్యాడర్‌లో ఆరేళ్లు సేవ పూర్తిచేసిన అర్హులైన ఉద్యోగులకు ప్రత్యేక గ్రేడ్ పోస్ట్ స్కేల్ వర్తింపజేయాలని స్పష్టం చేసింది. 11వ పీఆర్సీలోని ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ విధివిధానాలు దీనికి వర్తిస్తాయని పేర్కొంది.

రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాలు ఉండగా.. వీటిలో సుమారు 1.35 లక్షల మంది వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్నారు. వార్డు కార్యదర్శి, శానిటేషన్ కార్యదర్శి, సంక్షేమ కార్యదర్శి తదితర పోస్టుల్లో ఉద్యోగులు పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 11,500కుపైగా సచివాలయాలు ఉండగా.. మిగిలినవి పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి.

**2019, 2020 నియామకాలకు వర్తింపు :** 2019, 2020 సంవత్సరాల్లో నియమితులైన అర్హులైన ఉద్యోగులకు ఈ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. తమకు ఏఏఎస్ వర్తింపజేయాలని ఉద్యోగులు కొంతకాలంగా కోరుతున్నారు. ఉద్యోగ సంఘాలతో ముఖ్యమంత్రి నిర్వహించిన చర్చల సమయంలోనూ ఈ అంశంపై హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. సీఎం ఆదేశాల మేరకు అర్హులైన ఉద్యోగులందరికీ పథకం అమలు చేయాలని సంబంధిత శాఖాధిపతులను ప్రభుత్వం ఆదేశించింది.

ఈ మేరకు స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల విభాగం ప్రభుత్వ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు.

**ఐదు కొత్త గ్రామపంచాయతీలు :** మరోవైపు రాష్ట్రంలో మరో ఐదు కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటయ్యాయి. ప్రకాశం జిల్లాలో మూడు, బాపట్ల జిల్లాలో రెండు గ్రామపంచాయతీలను ఏర్పాటు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రకాశం జిల్లా వేటపాలెం మండలంలో లక్ష్మీపురం, కొణిజేటి చేనేతపురి, వైఎస్సార్ గ్రామపంచాయతీలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఉన్న ఐదు గ్రామపంచాయతీల పరిధిలోని కొన్ని గ్రామాలను కలిపి వీటిని ఏర్పాటు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బాపట్ల జిల్లా చీరాల మండలంలో బోయినవారిపాలెం, సాయికాలనీ గ్రామపంచాయతీలను కొత్తగా ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న ఓడరేవు, బూర్లవానిపాలెం, ఇరుపాలెం పంచాయతీలను పునర్వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## జైశంకర్‌కు ‘సర్’ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

జైశంకర్ దంపతులకు న్యూదిల్లీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సుందర్‌బాగ్‌లో ఓటు హక్కు ఉంది. ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్ల ప్రస్తుత వివరాలను గత రికార్డులతో సరిపోల్చి పరిశీలిస్తున్న నేపథ్యంలో ఈ నోటీసులు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు.

**పలువురు ప్రముఖులకూ.. :** ఎస్ఐఆర్ పరిశీలనలో భాగంగా పలువురు రాజకీయ నాయకులు, ఉన్నతాధికారుల ఓటరు వివరాల్లోనూ ‘మ్యాపింగ్ కాలేదు’, ‘పేరులో వ్యత్యాసం’ వంటి అంశాలు గుర్తించినట్లు నివేదికలు వెల్లడించాయి. మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు కూడా నోటీసులు జారీ అయిన విషయం తెలిసిందే.

ఇదే ప్రక్రియలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, సెబీ ఛైర్మన్ తుహిన్ కాంత పాండే తదితర ఉన్నతాధికారుల పేర్లు కూడా నోటీసుల జాబితాలో ఉన్నట్లు ‘ఇండియన్ ఎక్స్‌ప్రెస్’ నివేదించింది.

**పాత రికార్డులతో సరిపోల్చి.. :** ఎస్ఐఆర్‌లో భాగంగా ప్రస్తుత ఓటరు వివరాలను గత ఎస్ఐఆర్ రికార్డులతో సరిపోల్చుతున్నారు. పేర్లు, కుటుంబ వివరాలు, ఇతర నమోదిత సమాచారంలో వ్యత్యాసాలు ఉన్నా లేదా పాత రికార్డులతో వివరాలు మ్యాప్ కాకపోయినా సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసి ధ్రువీకరణ కోరుతున్నారు.

**33 లక్షల మంది ఓటర్లకు నోటీసులు :** దిల్లీలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో సుమారు 33 లక్షల మంది ఓటర్లను ధ్రువీకరణ కోసం గుర్తించినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. వీరిలో ముఖ్యమంత్రి రేఖా గుప్తా, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తదితరుల పేర్లు కూడా ఉన్నాయి.

ఎన్నికల జాబితాలో అర్హులైన ఓటర్ల వివరాలు సక్రమంగా ఉండేలా పరిశీలన నిర్వహిస్తున్నామని ఎన్నికల సంఘం ప్రక్రియలో భాగంగా అధికారులు చెబుతున్నారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నోటీసులపై కారణాలు, విధివిధానాల విషయంలో సుప్రీంకోర్టులోనూ పిటిషన్ విచారణకు రానుంది.

# క్యాన్సర్‌పై ‘జన్యు’ పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

వాటి ఆధారంగా రోగికి ఏ చికిత్స అవసరమో వైద్యులు నిర్ణయించేందుకు వీలవుతుంది. రోగ నిర్ధారణ నుంచి చికిత్స, తదుపరి పర్యవేక్షణ వరకు ఈ విధానాన్ని ఉపయోగించనున్నారు.

ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆస్ట్రాజెనెకా సంస్థ, స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్ సంస్థల భాగస్వామ్యంతో చేపడుతున్నారు. గుంటూరు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని నాట్కో క్యాన్సర్ సెంటర్‌లో ఏర్పాటు చేస్తున్న ప్రయోగశాలను ఈ నెల 22న వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించనున్నారు. ప్రస్తుతం సూక్ష్మస్థాయి జన్యు మార్పు పరీక్షల కోసం కొందరు రోగుల నమూనాలను బెంగళూరు, ముంబయి వంటి నగరాలకు పంపించాల్సి వస్తోందని, ఈ ఇబ్బందిని తొలగించి రాష్ట్రంలోనే అధునాతన పరీక్షలు అందుబాటులోకి తీసుకురావాలన్నదే లక్ష్యమని మంత్రి తెలిపారు. జన్యు పరీక్షలను రోగులకు ఉచితంగా అందించనున్నామని, బయట ప్రైవేటు కేంద్రాల్లో ఒక్కో పరీక్షకు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు, పూర్తి స్థాయి పరీక్షలకు రూ.75 వేల వరకు ఖర్చవుతున్న నేపథ్యంలో ఈ సదుపాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అవసరమైన పరికరాలు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయని, తొలిదశలో రొమ్ము, ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులకు పరీక్షలు నిర్వహిస్తామని




చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు.

**రెండేళ్లలో 2 వేల నమూనాల పరీక్ష :** గుంటూరు సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్న ప్రయోగశాలను స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్ సంస్థ సాంకేతిక సహకారంతో అభివృద్ధి చేయనుంది. రెండేళ్లలో సుమారు 2 వేల నమూనాలను పరీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆస్ట్రాజెనెకా సంస్థ 1,000 మంది రొమ్ము క్యాన్సర్, 1,000 మంది ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులకు నిర్వహించే జన్యు పరీక్షల ఖర్చును భరిస్తుంది.

**క్యాన్సర్ కణాల్లో జన్యు మార్పుల గుర్తింపు.. మందుల సిద్ధం :** రొమ్ము క్యాన్సర్ లో బీఆర్‌సీఏ1, బీఆర్‌సీఏ2, ఇతర, ఊపిరితిత్తుల క్యాన్సర్‌లో ఈజీఎఫ్ఆర్, కేఆర్ఏఎస్, ఎన్ఆర్ఏఎస్, బీఆర్ఏఎఫ్, ఇతర మార్పులను పరిశీలిస్తారు. జన్యు పరీక్షల్లో బయటపడిన మార్పులను బట్టి ప్రత్యేక మందులను సిద్ధం చేస్తారు.

**అమరావతి క్వాంటం వ్యాలీలో పూర్తి స్థాయి కేంద్రం :** గుంటూరులోని ప్రయోగాత్మక ప్రయోగశాల తర్వాత అమరావతి క్వాంటం వ్యాలీలో పూర్తి స్థాయి జన్యు పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనిఅ ప్రతిపాదించారు. అధిక సంఖ్యలో పరీక్షలు నిర్వహించేలా దీనిని రాష్ట్రస్థాయి కేంద్రంగా అభివృద్ధి చేయనున్నారు. రాష్ట్ర జన్యు సమాచార వ్యవస్థతోనూ అనుసంధానిస్తారు.

**కృత్రిమ మేధస్సు ఉపయోగించి :** జన్యు సమాచారం, కృత్రిమ మేధస్సు, ఆధునిక వైద్య పరిశోధనలను అనుసంధానించడం దీర్ఘకాలిక లక్ష్యం. సేకరించే సమాచారాన్ని భవిష్యత్తులో వ్యక్తికి అనుగుణమైన చికిత్సలు, వైద్య పరిశోధనలు, ఆధునిక ఔషధ పరిశోధనలకు ఉపయోగించనున్నారు.

**14 రకాల క్యాన్సర్లను ముందుగానే గుర్తించే దిశగా :** భవిష్యత్తులో రక్తంలో కనిపించే కొన్ని మార్పులను గుర్తించడం ద్వారా 14 రకాల క్యాన్సర్లను ముందుగానే గుర్తించే పరీక్షను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. దీనిని పెద్ద సంఖ్యలో ప్రజలకు పరీక్షలు నిర్వహించే స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉంది.

రాష్ట్రస్థాయిలో జన్యు సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదన కూడా ఉంది. ఆరోగ్యవంతుల జన్యు సమాచారంతో పాటు అరుదైన వ్యాధులతో బాధపడుతున్న వారి సమాచారాన్ని సేకరించి భద్రపరుస్తారు. భవిష్యత్తులో వ్యాధులపై పరిశోధనలు, కొత్త పరీక్షలు, మెరుగైన చికిత్స విధానాల రూపకల్పనకు దీనిని ఉపయోగిస్తారు.

**60000 వరకు ఛాతీ ఎక్స్‌రేలు :** క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించే విధానాన్ని ప్రాజెక్టులో భాగంగా బలోపేతం చేయనున్నారు. రొమ్ము క్యాన్సర్‌కు రొమ్ము పరీక్షా పరికరాలను, ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ఛాతీ ఎక్స్‌రేలను ఉపయోగిస్తారు. ఊపిరితిత్తుల చిత్రాల్లో అనుమానిత మార్పులను కృత్రిమ మేధస్సుతో గుర్తిస్తారు. రెండేళ్లలో 60 వేల వరకు ఛాతీ ఎక్స్‌రేలను ఈ విధానంలో పరిశీలించేలా ప్రణాళిక ఉంది.

వైద్య విద్య సంచాలకులు ఏ. విష్ణువర్ధన్ మాట్లాడుతూ.. గుంటూరు సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్న జన్యు పరీక్షల ప్రయోగశాల ప్రయోగాత్మక ప్రాజెక్టులో భాగమని తెలిపారు. తొలిదశలో రొమ్ము, ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులకు పరీక్షలు నిర్వహిస్తామని, క్యాన్సర్ కణాల్లోని జన్యు మార్పులను గుర్తించడం ద్వారా వైద్యులు తగిన చికిత్సను నిర్ణయించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.

# మాస్కోపై డ్రోన్ల వర్షం!

(మొదటి పేజీ తరువాయి)

కొన్ని డ్రోన్లు మాత్రం నగరంలోని చమురు శుద్ధి కర్మాగారం, నివాస భవనాలను తాకాయి.

ఈ దాడుల్లో తొలుత ఇద్దరు మరణించినట్లు అధికారులు ప్రకటించగా.. అనంతరం మరో వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడంతో మృతుల సంఖ్య మూడుకు చేరినట్లు రాయిటర్స్ నివేదించింది. పలువురు గాయపడ్డారు. ఓ నివాస భవనంపై డ్రోన్ పడటంతో సుమారు 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

**రిఫైనరీలో మంటలు :** డ్రోన్ దాడుల్లో మాస్కోలోని కీలక చమురు శుద్ధి కర్మాగారం దెబ్బతింది. అక్కడ మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు. రష్యా రక్షణ శాఖ ప్రకారం.. రాత్రి నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలు, క్రిమియా, నల్ల సముద్రంపై 1,110 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చివేసినట్లు పేర్కొంది.

మాస్కో మేయర్ సోబ్యానిన్ ఈ దాడులను ‘ఎన్నికలకు అంతరాయం కలిగించేందుకు ఉద్దేశించిన చర్య’గా అభివర్ణించారు. అయితే దీనికి సంబంధించి స్వతంత్రంగా ధ్రువీకరించబడిన ఆధారాలు వెల్లడికాలేదు.



**‘చమురు, లాజిస్టిక్స్ కేంద్రాలే లక్ష్యం’ :** ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ ఈ దాడులపై స్పందిస్తూ.. రష్యా యుద్ధ యంత్రాంగానికి ఆదాయాన్ని అందించే చమురు, లాజిస్టిక్స్ మౌలిక వసతులనే లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. మాస్కో ప్రాంతంలోని చమురు సంస్థకు నష్టం జరిగినట్లు పేర్కొన్నారు.

**కైవ్‌పైనా రష్యా దాడులు :** మరోవైపు ఉక్రెయిన్‌పై రష్యా వైమానిక దాడులు కొనసాగాయి. కైవ్ ప్రాంతంలో జరిగిన దాడుల్లో ఒక తల్లి, ముగ్గురు చిన్నారులు సహా పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. ఉక్రెయిన్ వైమానిక దళం ప్రకారం.. రాత్రికి రష్యా 138 డ్రోన్లను ప్రయోగించగా, వాటిలో 101ను రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయి.

**ముగిసిన పార్లమెంటరీ ఎన్నికలు :** 2022లో ఉక్రెయిన్‌పై రష్యా పూర్తిస్థాయి దాడి ప్రారంభించిన తర్వాత జరుగుతున్న తొలి పార్లమెంటరీ ఎన్నికలు మూడు రోజుల పాటు జరిగి ఆదివారంతో ముగిశాయి. దిగువ సభ అయిన స్టేట్ డ్యూమాలోని 450 స్థానాలకు ఈ ఎన్నికలు నిర్వహించారు. అధికార యునైటెడ్ రష్యా పార్టీ ఆధిపత్యం కొనసాగుతుందని అంచనాలు ఉన్నాయి.

ఈ ఎన్నికలతో రష్యా పార్లమెంటులోని పార్టీల బలాబలాలు నిర్ణయమవుతాయి. అధ్యక్ష పదవికి మాత్రం ఈ ఎన్నికలకు సంబంధం లేదు. వ్లాదిమిర్ పుతిన్ 2024 అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందగా.. ఆయన ప్రస్తుత పదవీకాలం 2030 వరకు కొనసాగుతుంది.

## ఆసియా క్రీడల్లో భారత్‌కు అదిరే ఆరంభం!

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం వ్యక్తిగత ఫైనల్లో ఎలావెనిల్ 252.4 పాయింట్లతో రజతం సాధించింది. జపాన్‌కు చెందిన హినతా తైచి 253.0 పాయింట్లతో స్వర్ణం గెలిచింది. దీంతో కేవలం 0.6 పాయింట్ల తేడాతో ఎలావెనిల్ స్వర్ణాన్ని చేజార్చుకుంది.

**క్రికెట్‌లో ఫైనల్‌కు.. :** మహిళల క్రికెట్ సెమీఫైనల్లో భారత్ బంగ్లాదేశ్‌పై 114 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్‌లో అడుగుపెట్టింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 4 వికెట్లకు 195 పరుగులు చేసింది. షెఫాలీ వర్మ శతకంతో మెరిశారు. అనంతరం బంగ్లాదేశ్‌ను 81 పరుగులకే పరిమితం చేసి భారత్ విజయాన్ని అందుకుంది. దీంతో కనీసం రజత పతకం ఖాయమైంది.

**హాకీలో గోల్స్ వర్షం :** మహిళల హాకీలో భారత్ ఉజ్బెకిస్థాన్‌ను 19-0తో చిత్తు చేసింది. దీపికా సెహ్రావత్ అద్భుతంగా ఆడి భారీ సంఖ్యలో గోల్స్ సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. పురుషుల హాకీలోనూ భారత్ ఇండోనేషియాపై 13-1తో విజయం సాధించింది.

**బ్యాడ్మింటన్‌లోనూ శుభారంభం :** మహిళల టీమ్ ఈవెంట్ తొలి రౌండ్‌లో భారత్ కజకిస్థాన్‌ను 3-0తో ఓడించింది. టేబుల్ టెన్నిస్‌లోనూ భారత మహిళల జట్టు ఇండోనేషియాపై 3-0తో విజయం సాధించింది. పురుషుల జట్టు కూడా ఇండోనేషియాను 3-0తో ఓడించింది.

**మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్‌లో పతకం ఖాయం :** మహిళల ట్రెడిషనల్ 60 కిలోల క్వార్టర్‌ఫైనల్లో భారత క్రీడాకారిణి సుచికా తరియాల్, మంగోలియాకు చెందిన అల్తాన్‌చిమెగ్ బైగల్‌మాను ఓడించింది. దీంతో భారత్‌కు ఈ విభాగంలో కనీసం కాంస్య పతకం ఖాయమైంది.

**ఇతర విభాగాల్లో..:** వుషూలో సూరజ్‌సింగ్ మయాంగ్లాంబమ్ 11వ స్థానంలో నిలిచారు. టెక్‌బాల్‌లో క్విమ్సీ డిసౌజా పతక పోరులో ఓటమి చవిచూశారు. స్విమ్మింగ్‌లో రిషభ్ దాస్ పురుషుల 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఫైనల్లో ఆరో స్థానంలో నిలిచారు. మొత్తంగా తొలిరోజు భారత్ పలు క్రీడల్లో విజయాలు, పతకాలతో తన ప్రస్థానాన్ని ఘనంగా ప్రారంభించింది.

**డే-1 హైలైట్స్ :** రజతాలు - 2, పతకం ఖాయం - MMA, క్రికెట్ - ఫైనల్, మహిళల హాకీ - 19-0, పురుషుల హాకీ - 13-1

## ఆర్టీసీలో 15 వేల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలి

- ఏపీ పీటీడీ (ఆర్టీసీ) ఉద్యోగ సంఘాల జేఏసీ డిమాండ్

విజయవాడ, (జర్నలిస్ట్ ఫైల్ ): రాష్ట్రంలో టీచర్లు, పోలీసులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపడుతుండటం హర్షణీయమని ఏపీ పీటీడీ (ఆర్టీసీ) ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు వై. శ్రీనివాసరావు, పలిశెట్టి దామోదరరావు తెలిపారు. అదే విధంగా ప్రజా రవాణా వ్యవస్థలో కీలకంగా పనిచేస్తున్న ఏపీఎస్ఆర్టీసీలో దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని శనివారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ‘స్త్రీ శక్తి’ ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తూ ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులకు సేవలందిస్తున్న ఆర్టీసీలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని వారు పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీ పెరుగుతున్నప్పటికీ అందుకు అనుగుణంగా సిబ్బంది లేకపోవడంతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై అదనపు పని భారం పడుతోందన్నారు. కండక్టర్లు, డ్రైవర్లు, మెకానికల్ సిబ్బందితో పాటు వివిధ కేటగిరీల్లో సుమారు 15 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో ఖాళీల భర్తీకి చర్యలు చేపడుతున్న తరహాలోనే ఆర్టీసీలోనూ నియామకాలకు సమాన ప్రాధాన్యత కల్పించి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా సురక్షితమైన, సమర్థవంతమైన ప్రజా రవాణా సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది నియామకాలు అత్యవసరమని పేర్కొన్నారు. ఆర్టీసీలోని 15 వేల ఖాళీలను తక్షణమే భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని జేఏసీ కో-కన్వీనర్లు పి.వి. రమణారెడ్డి, జి.వి. నరసయ్య, సి.హెచ్. సుందరయ్య, కట్టా సుబ్రహ్మణ్యం, ఎస్.వి. శేఖగిరిరావు, వై. శ్రీనివాసరావు, కె. సూర్యప్రకాశరావు, జి. మాల్యాద్రి కోరారు.

## వైసీపీ ప్రచారాన్ని నమ్మొద్దు



(మొదటి పేజీ తరువాయి)

పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఉద్యోగం సాధించేందుకు తాము పడిన కష్టాలను వివరించారు.

**‘టెట్ రాయకుండా ఉద్యోగం రాలేదు’ :** “మా క్రీడలు, విద్యార్హతలకు సంబంధించిన వివరాలన్నీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నాం. టెట్ రాయకుండా స్పోర్ట్స్ కోటాలో ఒక్కరికీ ఉద్యోగం రాలేదు. మా వివరాలను ఎవరైనా పరిశీలించవచ్చు. వాస్తవాలకు విరుద్ధంగా తమపై ఆరోపణలు చేయడం బాధాకరం” అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

**‘ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలా?’ :** మెగా డీఎస్సీ-2025లో స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన తాము నిజాయితీగా క్రీడా ధ్రువపత్రాలు పొందామని చెప్పారు. “ఎంతో కష్టపడి క్రీడల్లో పాల్గొని ఈ స్థాయికి వచ్చాం. నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగాలు పొందామని ప్రచారం చేయడం సరికాదు. ఇలాంటి ఆరోపణల వల్ల సమాజంలో తమపై అపోహలు ఏర్పడుతున్నాయి” అని ఆవేదన వ్యక్తం చేశారు.

మెగా డీఎస్సీ-2025 ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని, తమపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. ఉద్యోగం సాధించిన ఆనందం కంటే నిరాధార ఆరోపణల వల్ల కలుగుతున్న బాధే ఎక్కువగా ఉందన్నారు.

**‘క్రీడలను రాజకీయాలకు వేదిక చేయొద్దు’ :** సమావేశంలో ఉపాధ్యాయుడు పి. శివారెడ్డి మాట్లాడుతూ.. క్రీడలను రాజకీయాలకు వేదికగా మార్చవద్దని కోరారు. తాను రాష్ట్రం తరఫున 40 జాతీయ ఖో-ఖో పోటీల్లో పాల్గొన్నానని, దేశం తరఫున మూడుసార్లు స్వర్ణ పతకాలు సాధించానని తెలిపారు.

క్రీడాకారుల కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం మూడు శాతం రిజర్వేషన్ కల్పించడం భవిష్యత్ తరాల క్రీడాకారులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. “దేశం, రాష్ట్రం కోసం శ్రమించిన క్రీడాకారులను అవమానించేలా మాట్లాడటం సరికాదు. జీవితాలను క్రీడలకే అంకితం చేసిన వారికి గుర్తింపు లభించడం సంతోషకరం. అయితే తమపై వస్తున్న నిరాధార ఆరోపణలతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నాం” అని శివారెడ్డి అన్నారు. క్రీడాకారుల ప్రతిభను, వారు సాధించిన విజయాలను పరిగణనలోకి తీసుకుని ఆరోపణలు చేయాలని స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులు కోరారు.

## పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశంలో పాల్గొన్న తెనాలి ప్రతినిధులు



తెనాలి (జర్నలిస్ట్ ఫైల్ ): తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలోని శ్రీ భద్రావతి సమేత భావనా ఋషి కార్యాలయ భవనంలో ఆదివారం జరిగిన పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశంలో తెనాలికి చెందిన పలువురు పద్మశాలీయ ఉద్యోగులు పాల్గొన్నారు.

తెనాలి పద్మశాలీయ సంఘం ఉపాధ్యక్షులు అందెబాల చంద్రమౌళి, కందుల శ్రీనివాసరావుతో పాటు పలువురు క్రియాశీలక సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గుద్దంటి వెంకట శివరామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణరావు తదితరులు సమావేశంలో పాల్గొని పద్మశాలీయ ఉద్యోగుల సంక్షేమం, ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, సంఘాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గుద్దంటి వెంకట శివరామకృష్ణ మాట్లాడుతూ పద్మశాలి ఉద్యోగులంతా సంఘటితంగా ఉండి, సమాజంలోని ఇతరులకు కూడా మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు శేశెట్టి పద్మారమణ, కార్యవర్గ సభ్యులు, క్రియాశీలక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లాలో ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల వినూత్న నిరసన



బాపట్ల జిల్లా (జర్నలిస్ట్ ఫైల్ ): తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులు బాపట్ల జిల్లాలో వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు, ఆదివారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక ఆసుపత్రి ప్రాంగణంలో ఈ ఆందోళన నిర్వహించారు.

బాపట్ల జిల్లా ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ సభ్యుడు సత్యం రాజు కూరపాటి ఆధ్వర్యంలో ఉద్యోగులు చేతుల్లో ఖాళీ పాత్రలు పట్టుకుని భిక్షాటన చేస్తూ తమ ఆవేదనను వెలిబుచ్చారు. ”మేము ప్రభుత్వానికి వ్యతిరేకులం కాదు.. నూరు శాతం విధేయులైన ఉద్యోగులం. మా ప్రభుత్వాన్నే అర్థిస్తున్నాం” అని ఉద్యోగులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిని కుటుంబ పెద్దలా భావిస్తున్నామని, ఆ కుటుంబంలో పనిచేస్తున్న తమకు పెద్దల వద్దే సమస్యలు చెప్పుకునే హక్కు, చనువు ఉన్నాయని సత్యం రాజు పేర్కొన్నారు.

చేతుల్లో ఉన్న పాత్రలు ప్రభుత్వంపై పోరాటానికి సంకేతం కాదని, కేవలం తమ సమస్యలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేందుకు పట్టుకున్న వినతి పాత్రలని స్పష్టం చేశారు. తమకు అధికారం అక్కర్లేదని, తాము అందిస్తున్న సేవలకు గుర్తింపు మరియు జీవితాలకు భరోసా కల్పించాలని వేడుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో రోగులను ఆలోచింపజేసే విధంగా సాగిన ఈ శాంతియుత నిరసన కార్యక్రమంలో నళిని, బహాటం నీలిమ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవాలి.. ధరలు అదుపులో ఉంచాలి

- ఎల్‌నినోను సవాలుగా ఎదుర్కొందాం: సీఎం చంద్రబాబు
- 50.7% లోటు వర్షపాతం.. ప్రత్యామ్నాయ సాగుపై దృష్టి
- నిత్యావసరాల సరఫరా, తాగునీరు, పశుగ్రాసంపై ముందస్తు చర్యలు




**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):**రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినోను విపత్తుగా కాకుండా సవాలుగా స్వీకరించి ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. రైతులను ఆదుకోవడంతో పాటు నిత్యావసరాల ధరలు అదుపు తప్పకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. డిమాండ్‌కు అనుగుణంగా పంటల సాగు, పంటల బీమా, ఉద్యాన పంటలకు రక్షణ, తాగునీరు, పశుగ్రాసం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.
టెలీకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం రైతులపైనే కాకుండా అన్ని రంగాలపైనా ఉంటుందని తెలిపారు. ఇప్పటికే సిద్ధం చేసిన యాక్షన్, కంటింజెన్సీ ప్రణాళికలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు. విపత్తుల సమయంలో వాటి ప్రభావం ప్రజలపై పడకుండా చూడటం ప్రభుత్వ బాధ్యతని పేర్కొన్నారు.
**50.7% లోటు వర్షపాతం :** ఖరీఫ్ సాగు పరిస్థితులపై సమీక్ష సందర్భంగా రాష్ట్రంలో లిలి50.7 శాతం లోటు వర్షపాతంలిలి నమోదైందని చంద్రబాబు తెలిపారు. ప్రకాశం, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల్లో వర్షపాతం లోటు అధికంగా ఉందన్నారు. ఖరీఫ్‌లో 30.84 లక్షల హెక్టార్లలో సాగు జరగాల్సి ఉండగా.. ఇప్పటివరకు 79 శాతం భూముల్లోనే సాగు పనులు ప్రారంభమయ్యాయని వివరించారు.
పప్పుధాన్యాల సాగు పరిస్థితి మెరుగ్గా ఉన్నప్పటికీ నూనెగింజల సాగు తక్కువగా ఉందన్నారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో పంటలపై ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున కంటింజెన్సీ ప్రణాళికను పరిస్థితులకు అనుగుణంగా అమలు చేయాలని ఆదేశించారు.
**80% సబ్సిడీతో విత్తనాలు :** ప్రత్యామ్నాయ సాగు ఏర్పాట్లపై సమీక్షలో భాగంగా రైతులకు అందించిన విత్తనాలు, వ్యవసాయ వనరుల వివరాలను సీఎం తెలుసుకున్నారు. 5.21 లక్షల హెక్టార్లకు పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పచ్చిరొట్ట ఎరువులు సరఫరా చేసినట్లు అధికారులు వివరించారు. 1.31 లక్షల క్వింటాళ్ల విత్తనాలను 80 శాతం సబ్సిడీతో అందించామని తెలిపారు.
ఖరీఫ్ కంటింజెన్సీ ప్రణాళిక కోసం రూ.60 కోట్లు సిద్ధంగా ఉంచామని వెల్లడించారు. పప్పుధాన్యాలు, చిరుధాన్యాల సాగును మరింత ప్రోత్సహించాలని సీఎం సూచించారు. వర్షాభావ పరిస్థితుల్లో వాటి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలని ఆదేశించారు. సంప్రదాయేతర ప్రాంతాల్లో ఉల్లి, మిరప సాగును ప్రోత్సహించాలని సూచించారు.
**ఉద్యాన పంటలకు రక్షణ :** ఎల్‌నినో కారణంగా కొన్ని ప్రాంతాల్లో ఉద్యాన పంటలకు హైరిస్క్ ఉందని సీఎం తెలిపారు. పంటలను కాపాడేందుకు ప్రభుత్వం రూ.190 కోట్లు కేటాయించిందని వెల్లడించారు. ఆ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి రైతులకు రక్షణ కల్పించాలని ఆదేశించారు.
అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పంటల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. పంట నష్టాన్ని ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కనీస మద్దతు ధరకు సంబంధించి కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.
**బియ్యం.. ఉల్లి.. పప్పుల ధరలపై నిఘా :** నిత్యావసరాల ధరల నియంత్రణపైనా సీఎం సమీక్షించారు. మార్కెట్‌లో సరఫరా, నిల్వల పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. బియ్యం, ఉల్లి, పామాయిల్, కందిపప్పు ధరలు అదుపు తప్పకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
గోడౌన్లలోని బియ్యం నిల్వలను పరిశీలించి.. అవసరమైన మేరకు మార్కెట్‌లోకి విడుదల చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉల్లి ధరల నియంత్రణకు వివిధ ప్రాంతాల నుంచి కొనుగోలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. భవిష్యత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఉల్లి సాగును ప్రోత్సహించాలని సీఎం సూచించారు.
**కూరగాయల ఉత్పత్తి పెంచాలి :** కూరగాయల సరఫరాను పెంచేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని చంద్రబాబు సూచించారు. స్వయం సహాయక బృందాల ద్వారా కిచెన్ గార్డెన్లను ప్రోత్సహించాలని తెలిపారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా కూరగాయల సాగును పెంచితే ఉత్పత్తి పెరిగి ధరలను నియంత్రించే అవకాశం ఉంటుందన్నారు. రైతులకు మార్కెట్ డిమాండ్‌పై ముందుగానే సమాచారం అందించాలని.. ఉత్పత్తి, సరఫరా, ధరల మధ్య సమతుల్యత ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
**తాగునీరు.. పశుగ్రాసంపై ప్రత్యేక దృష్టి :** రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పశువులకు నీటితో పాటు పశుగ్రాసం అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. పశు గ్రాసం పెంపు చర్యలను వేగవంతం చేయాలని తెలిపారు. మల్చింగ్‌కు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.
పచ్చదనం తగ్గకుండా చర్యలు తీసుకోవాలని.. వీబీ-జీ రామ్‌జీ పనులను అనుసంధానం చేసుకుంటూ జలధార కార్యక్రమాన్ని మరింత ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.
**హంద్రీ-నీవాతో కరవు ప్రాంతాలకు నీరు :** ముందస్తు చర్యల కారణంగానే ఎల్‌నినో పరిస్థితుల్లోనూ హంద్రీ-నీవా కాల్వల్లో నీరు అందుబాటులో ఉందని చంద్రబాబు తెలిపారు. హంద్రీ-నీవా ద్వారా చివరి భూములకూ నీరందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.
నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.
**గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు :** 2019-24 మధ్య గత ప్రభుత్వం సాగునీటి రంగానికి కేవలం రూ.22 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని చంద్రబాబు విమర్శించారు. ప్రాజెక్టులు పూర్తయి ఉంటే ఎల్‌నినో వంటి పరిస్థితుల్లో ఇబ్బందులు తగ్గేవని అన్నారు.
పూర్తయిన ప్రాజెక్టుల ద్వారా కరవు ప్రాంతాలకు నీటిని తరలించే అవకాశం పెరుగుతుందని తెలిపారు. మిగిలిన ప్రాజెక్టుల పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా భవిష్యత్ వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవచ్చని సీఎం స్పష్టం చేశారు.

## నేడు జరిగే ఎంపిటిసిల సమావేశానికి అందరూ హాజరు కావాలి



**బ్రహ్మంగారిమఠం( జర్నలిస్ట్ ఫైల్):** నేడు అనగా సోమవారం జరిగే సమావేశానికి అందరూ హాజరు కావాలని బి.మఠం ఎంపీపీ చిలే కాంపల్లె వీరనారాయణరెడ్డి తెలియజేశారు. ఆదివారం ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని తన ఛాంబర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 24వ తేదీ నాటికి ఎంపీటీసీల పదవీకాలం ముగియనుశీడటం తోరేపు అనగా సోమవారం నాడు వారికి గౌరవభావంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని ఎంపీటీసీ లతోపాటు పార్టీలకతీతంగా నాయకులు,కార్యకర్తలు అలాగే నా అభిమానులు,నా ఆత్మీయులు అలాగే నా బంధువులు,శ్రేయోభిలాషులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం సోమవారం సాయంత్రం మూడు గంటల నుంచి ఉంటుందని ఆయన తెలియజేశారు.

## పలువురు ఐపిఎస్‌ల బదిలీ

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** పలువురు ఐపిఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు జిఓ 1829ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్ ఆదివారం విడుదల చేశారు. సస్పెన్షన్‌లో ఉండి ఇటీవల మరలా సర్వీస్‌లోకి వచ్చిన క్రాంతిరాణా టాటా, విశాల్ గున్నికి పోస్టింగు ఇచ్చింది. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్డు సేఫ్టీ డైరెక్టరేట్ ఐజిగా క్రాంతిరాణాను, ట్రైనింగ్ డిఐజిగా విశాల్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పిఎఫ్) డిజిగా ఉన్న సిఎం త్రివిక్రమ్ వర్మను ఫోరెనిక్స్ సెన్స్ ల్యాబొరేటరీ డైరెక్టర్‌గా, ఎసిబి డైరెక్టర్‌గా ఉన్న ఆర్ జయలక్ష్మిని సిఐడి ఐజిగా బదిలీ చేసింది. ఎపిఎస్‌పి బెటాలియన్స్ ఐజిగా ఉన్న బి రాజకుమారిని రైల్వే ఐజిపితో పాటు సిఐడి మహిళా భద్రత ఇన్‌ఛార్జి ఐజిగా పోస్టింగ్ ఇచ్చింది. గ్రేహౌండ్స్ డిఐజిగా ఉన్న బాబూజీ అట్టాడకు టెక్నికల్ సర్వీసెస్ డిఐజితో పాటు గ్రేహౌండ్స్ డిఐజిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. పోలవరం ఒఎస్‌డిగా ఉన్న పంకజ్‌కుమార్ మీనాను మార్కాపురం ఎస్‌పిగా, సిఎంఎస్‌జి ఎస్‌పిగా ఉన్న జగదీష్‌ను పల్నాడు ఎస్‌పిగా, సిఐడి ఎస్‌పిగా ఉన్న కె చక్రవర్తిని పోలవరం ఎస్‌పిగా బదిలీ చేసింది.

## బ్రిడ్జిపై నుంచి పడిన బీఎండబ్ల్యూ కారు - ముగ్గురు మృతి



**ముంబయి :** ముంబయి కోస్టల్ రోడ్డుపై ఆదివారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. అతివేగంగా దూసుకెళ్లిన బీఎండబ్ల్యూ కారు అదుపుతప్పి బ్రిడ్జి గోడను ఢీకొట్టి కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బీఎండబ్ల్యూ కారు మెరైన్ డ్రైవ్ నుంచి హాజీఅలీ వైపు కోస్టల్ రోడ్డుపై వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. అతివేగం కారణంగా కారు నడుపుతున్న వ్యక్తి నియంత్రణ కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. కారు ముందుగా బ్రిడ్జి గోడను ఢీకొట్టి.. అక్కడి నుంచి కిందకి పడిపోయింది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో కార్ల పార్కింగ్ పనులు జరుగుతున్నాయి. ప్రమాదంపై తెల్లవారుజామున 5:20 గంటల సమయంలో కోస్టల్ రోడ్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందింది. కారులో ఉన్న నలుగురినీ వెంటనే నాయర్ ఆస్పత్రికి తరలించారు. అయితే వైద్యులు ముగ్గురు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతులను షనాయ్ గజ్జల్(21), ధైర్య దర్శన్ సేథ్(17), ఆదిత్య జకాస్నియా(19)గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన ఆదిత్య కల్పేశ్వర్ ఓస్వాల్(23)కు ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## 15 నుంచి పెట్రోల్ బంకుల్లో యుపిఐ బంద్




**ముంబయి :** దేశ వాణిజ్య రాజధానిగా పేరొందిన ముంబయి మహానగరంలోని పెట్రోల్ బంకుల్లో వచ్చే అక్టోబర్ 15 నుంచి యుపిఐ చెల్లింపులను నిలిపివేయనున్నట్లు పెట్రోల్ డీలర్లు హెచ్చరించారు. రూ.2000కు మించిన లావాదేవీలపై విధించిన కొత్త మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండిఆర్) నుంచి ఇంధన విక్రయదారులకు మినహాయింపు ఇవ్వకపోతే ఈ నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ ఆఫ్ ముంబయి (పిడిఎం) ఈ అంశంపై భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బిఐ), కేంద్ర ఆర్థికశాఖకు లేఖ రాసినట్లు పిడిఎం ప్రతినిధి ఒకరు ఆదివారం తెలిపారు. ఇంధన రిటైలర్లకు ఎండిఆర్ ఛార్జీలను మినహాయించాలని కోరారు. ఈ ఛార్జీలను వెనక్కి తీసుకోకపోతే యుపిఐ సదుపాయాన్ని ఉపసంహరించుకుంటామని హెచ్చరించారు.
మధ్యప్రదేశ్ పెట్రోల్ పంప్స్ డీలర్స్ అసోసియేషన కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్(సిఐఎటి) మధ్యప్రదేశ్ ప్రతినిధి ధర్మేంద్ర శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని సుమారు 4,700 పెట్రోల్ బంక్‌లపై ఈ నిర్ణయం ప్రభావం చూపుతుందన్నారు. కొత్త విధానం అమల్లోకి వస్తే ఒక్కో పెట్రోల్ బంక్‌కు నెలకు సుమారు రూ. 17,700 వరకు అదనపు భారం పడుతుందని ఆయన పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను తమ ఇష్టానుసారం నిర్ణయించే అవకాశం డీలర్లకు లేకపోవడంతో ఎండిఆర్ రూపంలో వచ్చే అదనపు ఖర్చును వినియోగదారులపై నేరుగా మోపలేమని ఆపరేటర్లు అంటున్నారు.

# సత్యప్రసాద్ వాంగ్మూలంపై జగన్ ఎందుకు స్పందించడంలేదు?

- రూ.3,200 కోట్ల మద్యం వ్యవహారంపై ప్రజలకు సమాధానం చెప్పాలి
- డిజిటల్ చెల్లింపులు ఎందుకు తొలగించారు?: మంత్రి పార్థసారథి
- గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందన్న ఆరోపణలు



**మంగళగిరి(జర్నలిస్ట్ ఫైల్) :** మద్యం వ్యవహారంలో కీలక అధికారి సత్యప్రసాద్ వెల్లడించిన అంశాలపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం విధానంలో భారీ అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఆదివారం మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.
మద్యం విధానంలో సుమారు రూ.3,200 కోట్ల మేర ముడుపులు చేతులు మారినట్లు రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఓఎస్డీ సత్యప్రసాద్ కోర్టుకు ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నారని పార్థసారథి తెలిపారు. మద్యం విధానానికి సంబంధించిన కీలక నిర్ణయాలు అప్పటి ముఖ్యమంత్రి నివాసమైన తాడేపల్లి నుంచి జరిగాయని సత్యప్రసాద్ వాంగ్మూలంలో చెప్పినట్లు వార్తలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.
సత్యప్రసాద్ వెల్లడించిన అంశాలను పక్కదారి పట్టించేందుకు ఆయన మానసిక స్థితిపై వైసీపీ నేతలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారని మంత్రి ఆరోపించారు. వాస్తవాలను వెలుగులోకి తెస్తున్న వ్యక్తిపై వ్యక్తిగత ఆరోపణలు చేయకుండా.. అసలు ఆరోపణలకు సమాధానం చెప్పాలని కోరారు.ప్రభుత్వ మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులను ఎందుకు పక్కన పెట్టారో పార్థసారథి ప్రశ్నించారు. కోట్లాది రూపాయల విక్రయాలు నగదు రూపంలోనే జరిగేలా ఎందుకు చర్యలు తీసుకున్నారని నిలదీశారు. భారీ నగదు లావాదేవీల వెనుక ఉన్న కారణాలను వివరించాలని డిమాండ్ చేశారు.
మద్యం కొనుగోళ్లు, సరఫరా వ్యవస్థల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపైనా దర్యాప్తు కొనసాగుతున్నట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. కొత్త బ్రాండ్ల ప్రవేశం, మాన్యువల్ విధానంలో ఆర్డర్ల కేటాయింపు తదితర నిర్ణయాల వెనుక అవినీతి జరిగిందని మంత్రి ఆరోపించారు. మద్యం రవాణా కాంట్రాక్టులను కేంద్రీకరించి రేట్లు పెంచి అనుకూల వ్యక్తులకు కట్టబెట్టారని పేర్కొన్నారు. దుకాణాల్లో సిబ్బంది నియామకాలు, జీతాల చెల్లింపుల్లోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. 2019 ఎన్నికల సమయంలో సంపూర్ణ మద్య నిషేధం చేస్తామని హామీ ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చిన తర్వాత నాసిరకం మద్యం విక్రయించిందని పార్థసారథి విమర్శించారు. కల్తీ మద్యం కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురయ్యారని, కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. ఈ ఆరోపణలను వైసీపీ వర్గాలు ఖండిస్తున్నాయని, కేసులోని వాస్తవాలు దర్యాప్తు, న్యాయ ప్రక్రియలో తేలాల్సి ఉందని తాజా వార్తా కథనాలు పేర్కొంటున్నాయి. కూటమి ప్రభుత్వం మద్యం విక్రయాల్లో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తోందని పార్థసారథి తెలిపారు. 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్ ద్వారా నాణ్యతను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. మద్యం నాణ్యతను 13 రకాల పరీక్షలతో పరిశీలిస్తున్నామని, దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గౌడ సామాజిక వర్గానికి 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించినట్లు వెల్లడించారు. మద్యం విధానంపై వెలువడుతున్న ఆరోపణలు, సత్యప్రసాద్ వాంగ్మూలంగా ప్రచారంలోకి వచ్చిన అంశాలపై జగన్ ప్రజలకు వివరణ ఇవ్వాలని పార్థసారథి డిమాండ్ చేశారు. మద్యం వ్యవహారంపై దర్యాప్తులో వెలుగులోకి వస్తున్న అంశాలపై సమాధానం చెప్పాలని కోరారు.

## మా షరతులను అంగీకరించేంతవరకు హార్ముజ్‌ను తిరిగి తెరవం : ఇరాన్



**టెహ్రాన్ :** తమ ఏడు షరతులకు అమెరికా అంగీకరించేంత వరకు హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచేది లేదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలిబాఫ్ ఆదివారం స్పష్టం చేశారు. ఇరాన్ పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తూ, యుద్ధమా లేదా చర్చలా అని రెండింటిలో ఒకదానిని ఎంచుకోవాల్సిన పరిస్థితి లేదని, ఇరాన్ సైనికంగా పోరాడుతూనే సరైన సమయంలో దౌత్యపరంగా చర్చలు జరపాలి అని ఆయన అన్నారు. ప్రత్యర్థిపై సైనిక ఒత్తిడి పెంచి, యుద్ధరంగంలో సాధించిన ప్రయోజనాలను అనంతరం దౌత్యం ద్వారా సుస్థిరం చేసుకోవాలన్నది తమ వ్యూహమని వివరించారు. "యుద్ధరంగంలో గణనీయమైన విజయం" సాధించి, శత్రువు బలహీనపడిన తర్వాత, ఆ ప్రయోజనాలను "దౌత్య మార్గాల" ద్వారా పదిలం చేసుకోవాలని ఆయన జోడించారు. ఇరాన్ విధించిన షరతులు నెరవేరే వరకు వ్యూహాత్మకంగా కీలకమైన హార్ముజ్ జలసంధిని తిరిగి తెరవబోమని ఘలిబాఫ్ తేల్చిచెప్పారు. ఇరాన్ ప్రజల చట్టబద్ధమైన హక్కులను గుర్తించడం, అమెరికా గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం ఇందులో ప్రధానంగా ఉన్నాయని తెలిపారు. మధ్యవర్తుల ద్వారా తమ షరతులను అమెరికాకు స్పష్టంగా తెలియజేశామని చెప్పారు. మోసం, ఏకపక్ష ఆధిపత్యం చెలాయించే మార్గాలు మూసుకుపోయాయని శత్రువుకు బాగా తెలుసని అన్నారు.

## నంది, కందుకూరి పురస్కారాలకు దరఖాస్తులు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** నంది నాటక బహుమతులు-2025, కందుకూరి పురస్కారాలు-2026కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ తెలిపారు. నంది నాటక బహుమతులకు పద్య, పౌరాణిక, సాంఘిక, బాలల, కళాశాల, విశ్వవిద్యాలయ నాటికలు, నాటకరంగంపై రచించిన పుస్తకాల విభాగాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కందుకూరి పురస్కారాలకు నాటకరంగంలో అత్యుత్తమ సేవలందిస్తున్న పౌరాణిక, సాంఘిక నాటక కళాకారులు, దర్శకులు,సాంకేతిక నిపుణులు, రచయితలు, నాటక సమాజాల వారు దరఖాస్తులు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో కందుకూరి రంగస్థల ప్రతిష్టాత్మక పురస్కారం, జిల్లా స్థాయిలో కందుకూరి విశిష్ట పురస్కారాలు అందజేయనున్నారని తెలిపారు. ఆసక్తిగల వారు అక్టోబర్ 20లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు ప్రింట్‌ను సంబంధిత పత్రాలు, రుజువులతో కలిపి అక్టోబర్ 26లోగా విజయవాడలోని సంస్థ కార్యాలయానికి అందజేయాలని కోరారు. వివరాలకు సంస్థ వెబ్‌సైట్ షషష.ఖజూంట్‌జ్.ఎ.అఅ ను చూడాలని సూచించారు.

# ఏపీలో మారనున్న వాతావరణం

- 22న తీవ్ర వాయుగుండంగా.. 23న ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరానికి చేరే అవకాశం
- కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారనుంది. తూర్పు మధ్య బంగాళాఖాతం, ఉత్తర అండమాన్ సముద్రం పరిసరాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం వేగంగా బలపడుతోంది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి వాయుగుండంగా, 22న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అనంతరం 23 ఉదయానికి ఉత్తర ఆంధ్రప్రదేశ్--దక్షిణ ఒడిశా తీరానికి సమీపంలోకి చేరే అవకాశం ఉందని పేర్కొంది.
దక్షిణ కోస్తాంధ్ర, అంతర్గత కర్ణాటక మీదుగా విస్తరించిన ద్రోణి, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.
**కోస్తాంధ్రలో భారీ వర్షాలు :** కోస్తాంధ్ర, యానాం ప్రాంతాల్లో రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదివారం, సోమవారం కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడొచ్చు. గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. మంగళవారం వర్షాల తీవ్రత మరింత పెరిగే సూచనలు ఉన్నాయి. తీర ప్రాంతాల్లో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా.. తీరం వెంబడి గంటకు 50--60 కి.మీ. వేగంతో బలమైన గాలులు వీచే అవకాశముంది.
**రాయలసీమలోనూ వానలు :** రాయలసీమ జిల్లాల్లోనూ వర్ష ప్రభావం కనిపించనుంది. ఆదివారం అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమ, మంగళవారాల్లో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈదురుగాలుల తీవ్రత పెరిగే అవకాశం ఉందని.. గంటకు 40-50 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు.
**మత్స్యకారులకు హెచ్చరిక :** తీవ్ర వాయుగుండం ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉన్నందున మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు. ఇప్పటికే సముద్రంలో ఉన్న వారు వీలైనంత త్వరగా తీరానికి చేరుకోవాలని సూచించారు.
ఉరుములు, మెరుపులతో కూడిన బలమైన గాలులు వీచే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ శాఖ సూచించింది. రైతులు వర్షాల నేపథ్యంలో పంట ఉత్పత్తుల విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరారు.

## కారు డోర్ లాకయ్యి.. ఊపిరాడక చిన్నారి



**జూలూరుపాడు (జర్నలిస్ట్ ఫైల్):** కారు డోర్ లాకయ్యి ఊపిరాడక చిన్నారి మృతి చెందిన దుర్ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరు పాడు మండలం వినోబా నగర్‌లో ఆదివారం జరి గింది. వినోబానగర్ సర్పంచి గంగావత్ నవీన్‌కు ఇద్దరు పిల్లలున్నారు. పెద్ద కుమార్తె తన్విశ్రీ (4) ఇంటి వద్ద ఆడుకుంటూ కారు ఎక్కి డోర్ వేయడంతో లాక్ పడింది. చిన్నారి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఆందోళన చెంది సమీపంలో గాలించారు. దాదాపు 2 గంటల తర్వాత కారులో చూడగా, ముందు భాగంలోనే రెండు సీట్ల మధ్యలో చిన్నారి పడిపోయి ఉంది. వెంటనే కారు అద్దాలను పగలగొట్టి బాలికను బయటకు తీశారు. చిన్నారి అపస్మారక స్థితిలోకి వెళ్లిందని భావించి చికిత్స నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు బాలిక అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఉదయం ముద్దు ముద్దు మాటలతో తల్లిదండ్రులను మురిపించిన చిన్నారిని విగత జీవిగా చూడాల్సి రావడంతో కుటుంబీకులంతా శోకసంద్రంలో మునిగారు.

# టెక్ నైపుణ్యాల బాటలో తెలంగాణ యువత

- టాస్క్-డెల్ టెక్నాలజీ ఉడాన్ కార్యక్రమం
- 5,500 మంది విద్యార్థులకు శిక్షణ..
- 25 కేంద్రాల్లో మూడు నెలల పాటు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి



**హైదరాబాద్ సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :** తెలంగాణ యువతను భవిష్యత్ సాంకేతిక రంగానికి సిద్ధం చేసి,నైపుణ్యాలను ఉపాధి అవకాశాలతో అనుసంధానం చేయాలనే లక్ష్యంతో టాస్క్ - డెల్ టెక్నాలజీ భాగస్వామ్యంతో 'ఉడాన్' కార్యక్రమానికి రూప కల్పన చేశారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి, ఐటీ అండ్ సీ జాయింట్ సెక్రటరీ ఐఏఎస్ అనుదీప్ దురిశెట్టి, టాస్క్ సీఈవో నితిన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణలో 5,500 మంది విద్యార్థులకు 25 కేంద్రాల్లో మూడు నెలల పాటు ప్రత్యేక శిక్షణ



అందించనున్నారు. ఏఐ,క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ టెక్నాలజీలు, ఎలక్ట్రానిక్స్ తయారీ వంటి భవిష్యత్ రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు పరిశ్రమల అవసరాలు, ఉద్యోగానికి అవసరమైన సామ ర్థ్యాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఐఐటీ ఢిల్లీ రూపొందించిన పాఠ్య ప్రణాళిక ఆధారంగా శిక్షణ అందించనుం డగా, డెల్ టెక్నాలజీ సాంకేతిక సహకారం అందించనుంది. విద్య పూర్తయ్యాక ఉద్యోగం వెతకడం కంటే చదువుకునే సమయంలోనే పరిశ్రమలకు అవసర మైన నైపుణ్యాలు నేర్చుకుని ఉపాధి వైపు అడుగులు వేయడం కార్యక్రమం ప్రధాన లక్ష్యమని టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘ వేందర్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువతకు కూడా ఆధునిక సాంకేతిక శిక్షణ అందుబాటులోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

శిక్షణ అనంతరం ఉద్యోగాలు, శిక్షణతో కూడిన ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకా శాలతో అనుసంధానం చేసే దిశగా కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. డెల్ టెక్నాలజీఎస్ సామా జిక బాధ్యత కార్యక్రమం లో భాగంగా దేశవ్యాప్తంగా ఐదు ప్రధాన టెక్నాలజీ కేంద్రాల్లో ఉడాన్ అమలు కానుండగా, అందులో హైదరాబాద్ కూడా కీలక కేంద్రంగా ఎంపికైంది. సమావేశంలో లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ సీఓఓ నిఖిల్, డెల్ టెక్నాలజీ ప్రతినిధులు కె.కృష్ణ కిషోర్,రమేష్ జంపుల పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిర్వహణపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు ప్రత్యేక శిక్షణ



**శేరిలింగంపల్లి, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :** సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు అధికారులకు ట్రాఫిక్ ఇంజినీరింగ్, రహదారి భద్రత, ప్రవర్తనా శాస్త్రం, ట్రాఫిక్ ప్రవాహ నిర్వ హణపై రెండో రోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు శాస్త్రీయ, ఆచరణాత్మక విధానాలను బలోపేతం చేయడమే శిక్షణ ఉద్దేశమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్, ట్రాఫిక్ డీసీపీ-2 ఎస్. శేషాద్రిణి రెడ్డి ఐపీఎస్, ఎస్‌సీఎస్‌సీ సీఈవో నవేద్ ఖాన్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు. శిక్షణలో ట్రాఫిక్ ప్రవాహం, వాహనాల క్యూలు, ఆలస్యం, వేగం-ట్రాఫిక్ ప్రవాహ సంబంధం, ప్యాసింజర్ కార్ యూనిట్లు, వాల్యూమ్-కెపాసిటీ నిష్పత్తులు, కాంట్రా ఫ్లో వంటి అంశాలను వివరించారు. అలాగే ప్రవర్తనా శాస్త్రం, కార్పొరేట్ ప్రయాణ విధానాల్లో మార్పులు తీసుకురావడా నికి ప్రోత్సాహకాలు, సామాజిక ప్రభావం, గేమిఫికేషన్ వంటి విధానాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలకు దారితీసే కారణాలు, వాహన వేగం-మరణ ప్రమాదం మధ్య సంబంధం, ట్రాఫిక్ ప్రవాహ సమన్వ యం, రహదారి భద్రత చర్యలు, అమలు వ్యూహాలపై శిక్షణ ఇచ్చారు. జంక్షన్ రూపకల్పనలో ట్రాఫిక్ డిమాండ్, సంఘర్షణ ప్రాంతాలు, వాహనాల లెక్కింపు, సిగ్నల్ దశలు, నాలుగు మార్గాల సిగ్నల్ జంక్షన్ల నిర్మాణ విధానాలను వివరించారు.

సిగ్నల్ దశలు, సమయ నియంత్రణ, పలు సిగ్నళ్ల సమన్వయం, నేరుగా వెళ్లే మరియు మలుపు తిరిగే వాహనాల పరిమాణం వంటి అంశాలను కూడా శిక్షణలో చర్చించారు. ఈ సందర్భంగా సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రహదారి ఇంజినీరింగ్, అభివృద్ధి పనులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

**జంక్షన్ల వద్ద అడ్డంకులే ప్రధాన సమస్యలు**

జంక్షన్లలో, పరిసర ప్రాంతాల్లో భౌతిక, దృశ్యపరమైన అడ్డంకులు ట్రాఫిక్ రద్దీకి ప్రధాన కారణాల్లో ఒకటని జాయింట్ కమిషనర్ పేర్కొన్నారు. ఇలాంటి అడ్డంకులను తొలగించడం లేదా క్రమబద్ధీ కరించడం ద్వారా వాహనాల ప్రవాహాన్ని మెరుగు పరచడంతో పాటు వేచి ఉండే సమయాన్ని తగ్గించ వచ్చన్నారు.

ప్రతి అధికారి, క్షేత్రస్థాయి సిబ్బంది తమ పరిధిలోని ట్రాఫిక్ ప్రాం తాలు, జంక్షన్లు, ప్రధాన మార్గాలను సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. రద్దీ ప్రాంతాలు, ఇరుకైన మార్గాలు, అడ్డంకులు ఉన్న ప్రదేశాలను గుర్తించి క్షేత్రస్థాయి నివేదికలు, సూచనలు, కార్యాచరణ ప్రణాళికలను ఉన్నతాధికారులకు త్వరగా అందించా లని సూచించారు. జంక్షన్లను పరిశుభ్రంగా, క్రమబద్ధంగా, అడ్డంకులు లేకుండా నిర్వహించడం ద్వారా ట్రాఫిక్ నియంత్రణ మరింత సమర్థవంతంగా మారుతుందని తెలిపారు.

# ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

- ఏఏపిసి చైర్మన్ మంజుల
- పూడూరు జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా భాషా, ఉపాధ్యాయ దినోత్సవాలు
- ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన మంజుల

**మేడ్చల్ సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :** తెలుగు భాషా దినోత్సవం, హిందీ దివస్, ఉపాధ్యాయ దినోత్సవాలను పుర స్కరించుకుని పూడూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రత్యేక కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను AAPC చైర్మన్ మంజుల ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. ఉపాధ్యా యులకు శాలువాలు కప్పి సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా AAPC చైర్మన్ మంజుల మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, వారి విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను అందిం చేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను కోరారు. పదో తరగతి పరీక్షల్లో పాఠశాల 100 శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యా యులు సమష్టిగా కృషి చేయాలని మంజుల సూచించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను కూడా బోధించాలని అన్నారు. విద్యార్థుల లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పేర్కొన్నారు.

**విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు: హెచ్ఎం శంకరయ్య**

ప్రధానోపాధ్యాయులు వై. శంకరయ్య మాట్లాడుతూ.. తెలుగు భాషకు విశిష్ట సేవలు అందించిన కాళోజీ నారాయణరావు జయ ంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవాన్ని



నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. అలాగే సెప్టెంబర్ 14న హిందీ దివస్, సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం జరుపు కోవడం ద్వారా భాషల ప్రాధాన్యతతో పాటు గురువుల సేవలను స్మరించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.

విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలుస్తా రని, సమాజ నిర్మాణంలో వారి పాత్ర ఎంతో గొప్పదని శంకరయ్య పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు ఉపాధ్యాయులంతా సమష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓతో పాటు ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, విజయలక్ష్మి, సాయి వరప్రసాద్, రమాదేవి, రమాకుమారి, నికిత, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

-సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :** అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వినాయక నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని బాచుపల్లి పరిధిలోని కౌసల్య కాలనీ,సాయి అనురాగ్ కాలనీ, కావ్య రెవెన్యూ, నిజాంపేట్ పరిధిలోని కోలన్ తులసి రెడ్డి కాలనీ,నారాయణ రెడ్డి కాలనీ, జర్నలిస్ట్ కాలనీ తదితర ప్రాంతాల్లో వినాయక మండపాల్లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అందరూ కలిసి వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవడం సామాజిక ఐక్యత,సోదర భావానికి చిహ్నం అని అన్నారు. తొమ్మిది రోజులపాటు వివిధ రూపంలో వినాయకుడిని భక్తులు దర్శించుకొని తరిస్తారన్నారు. విఘ్నేశ్వరుడు జీవితంలో ఎదురయ్యే కష్టాలు, ఆటంకాలను తొలగిస్తాడని భక్తుల ప్రగాఢ నమ్మకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు సత్య,ధర్మ తేజ,మౌలేశ్వరరావు, ఫణి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లులో 150 మంది గురువులకు ఘన సన్మానం

- ఉపాధ్యాయులను గౌరవించుకోవడం ఆనందంగా ఉంది
- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.పత్యానాయక్



**ఆమనగల్లు సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులను గౌరవిస్తూ రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల కేంద్రంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మానస గార్డెన్స్‌లో శనివారం మండల విద్యాధికారి పగిడిపాల పాండు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని 150 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్. పత్యానాయక్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. సమాజానికి దిశానిర్దేశం చేసే గురువులను గౌరవించుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అజయ్ జయరాం, మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, సంఘ సేవకులు పాపిశెట్టి రాము,నక్క శ్రీనివాస్ యాదవ్, క్లాస్‌మేట్ క్లబ్ అధ్యక్షులు రమేష్, వాసవి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్, కౌన్సిలర్ జగన్, అనూష శ్రీశైలం, ప్రధానోపాధ్యాయులు పద్మ, చందులాల్, సంఘ బాధ్యులు, మండల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాల విద్యార్థి,నిరుద్యోగ సభ పోస్టర్ ఆవిష్కరణ



**సికింద్రాబాద్, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :** మాల స్టూడెంట్స్ జేఏసీ, అంసా (AMSA), ఐక్య విద్యార్థి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో అంసా ఓయూ అధ్యక్షుడు నామ సైదులు ఆధ్వర్యంలో మాల విద్యార్థి,నిరుద్యోగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.అక్టోబర్ 4న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో మహాసభ నిర్వహించనున్నట్లు సైదులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానం అమలుతో మాల సామాజిక వర్గ విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని ఆరోపించారు.ఇప్పటివరకు వెలువడిన 25 నోటిఫికేషన్లలో సుమారు 19 నోటిఫికేషన్లలో మాల వర్గానికి ఒక్క పోస్టు కూడా కేటాయించలేదని పేర్కొన్నారు.ఈ సమస్యలపై ఉద్యోగులు, మేధావులు, ప్రజాసంఘాలు, విద్యార్థులను ఏకం చేసి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మహాసభకు ప్రొ.హరగోపాల్, కంచె ఐలయ్య,ప్రొ.కోదండరాం, ప్రొ.లింబాద్రి,గంటా చక్రపాణి, మల్లేపల్లి లక్ష్మయ్య తదితరులు హాజరుకానున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ప్రొ.లింబాద్రి, మందాల భాస్కర్, ప్రొ. మాయాదేవి,మాల స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్,తదితరులు పాల్గొన్నారు. మాల సామాజిక వర్గానికి జరుగుతున్న నష్టాన్ని సరిదిద్ది సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చెట్టును ఢీకొని వాగులోకి దూసుకెళ్లిన కారు

- ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు
- బాచారం మూలమలుపులో తరచూ ప్రమాదాలు



**వికారాబాద్ సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :** వికారా బాద్ జిల్లా ధరూర్ మండలం బాచారం వద్ద శనివారం తెల్లవారుజామున 3.40 గంటల సమయంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి తాం దూరులో జరిగిన గణేష్ నిమజ్జన కార్యక్రమానికి హాజరై తిరిగి వెళ్తున్న హైదరాబాద్ కొంపల్లి ప్రాంతానికి చెందిన కార్తీక్ రెడ్డి, విజయ్ కారులో టీఎస్ 08 జేఎన్ 3859, ప్రయాణిస్తుండగా బాచారం మూలమలుపు వద్ద ఫ్లైఓవర్ పక్కన ఉన్న చెట్టును కారు బలంగా ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన కారు పక్కనే ఉన్న వాగులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయని ధరూర్ ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు. 100 డయల్‌కు సమాచారం అందడంతో ధరూర్ సీఐ రఘురామ్ సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

**పదుల సంఖ్యలో ఒకే స్థలంలో రోడ్డు ప్రమాదాలు..** బాచారం వాగు వంతెన పై మూలమలుపులో గతంలోనూ పలుమార్లు రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించిందని గ్రామస్తులు తెలిపారు. ప్రమాదాల నివారణకు గతంలో అధికారులు రేడియం స్టిక్కర్లు, హెచ్చరికలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ప్రస్తుతం అవి కనిపించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా మరెన్ని ప్రమాదాలు జరుగుతాయి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రమాదకరమైన వాగు మూలమలుపు వద్ద రేడియం స్టిక్కర్లు, హెచ్చరికలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# నీట్ లీకేజీలపై తాత్కాలిక చర్యలు సరిపోవు

- తేల్చి చెప్పిన సుప్రీంకోర్టు..




**న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ లను అరికట్టడానికి తాత్కాలిక చర్యలు సరిపోవని, పరీక్షా విధానాన్ని శాశ్వత ప్రాతిపదికన సంస్థీకరించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పనితీరును స్వయంగా పరిశీలించేందుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎన్‌టీఏ కార్యాలయాన్ని సందర్శించనున్నట్టు ప్రకటించారు. వ్యవస్థను పటిష్ఠంగా నిర్మించాలని, శాశ్వత సిబ్బందిని నియమించాలని ధర్మాసనం అభిప్రాయపడింది.

# భారత్‌లో డెంగ్యూ టీకా 'క్యూడెంగా' త్వరలో విడుదల..




- డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ తో ఒప్పందం..
- సి.డీ.ఎస్.సి.ఓ. నుంచి అనుమతి..

**న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :** జపాన్ సంస్థ టకేడా అభివృద్ధి చేసిన డెంగ్యూ వ్యాక్సిన్ 'క్యూడెంగా' (TAK-003) భారత్‌లో త్వరలోనే అందుబాటులోకి రానుంది. డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ ఈ టీకా పంపిణీ కోసం ఒప్పందం కుదుర్చుకుంది. CDSCO నుంచి అనుమతి లభించిన ఈ వ్యాక్సిన్, 2027 ప్రారంభం నాటికి మార్కెట్‌లోకి వస్తుంది. 4 నుండి 60 ఏళ్ల వయస్సు వారు దీనిని తీసుకోవచ్చు. మూడు నెలల వ్యవధిలో రెండు డోసులుగా ఇచ్చే ఈ టీకా, డెంగ్యూ నాలుగు సెరోటైప్‌ల నుంచి రక్షణ కల్పిస్తుంది. గతంలో డెంగ్యూ వచ్చిందా లేదా అనే దానితో సంబంధం లేకుండా, ముందస్తు పరీక్షలు లేకుండా దీనిని నేరుగా వేసుకోవచ్చు.

# తెలంగాణలో అక్టోబర్ 11 నుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు..



**హైదరాబాద్, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పదో తరగతి, ఇంటర్మీడియట్ అక్టోబర్ 2026 పరీక్షల టైమ్‌టేబుల్ను ప్రకటించింది. తెలంగాణలో ఈ పరీక్షలు అక్టోబర్ 11 నుంచి 17 వరకు రోజూ రెండు సెషన్లలో (ఉదయం 9 -12, మధ్యాహ్నం 2:30 - 5:30) జరుగుతాయి. ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు అక్టోబర్ 23 నుంచి 30 వరకు నిర్వహిస్తారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్సైట్ ను చూడాలని అధికారులు సూచించారు.

# ఘనంగా గౌతమి నగర్ వినాయకుని నిమజ్జనం

**శేర్లింగంపల్లి, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :** గౌతమి నగర్ కాలనీ పార్కులో 23వ శ్రీ వినాయక ఉత్సవాలు ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, మహాప్రసాదం, లక్ష వత్తుల కార్యక్రమాలతో భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి. ఉత్స వాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో రూ.2 లక్షలు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.



ఐదు రోజులపాటు శ్రీనివాస కల్యాణం, అన్నదానం, విజ య గణపతి హోమం, అన్నసంతర్పణతో పాటు చిన్నా రుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం వినాయక విగ్రహాన్ని భక్తుల నడుమ ఘనంగా నిమజ్జనం చేశారు. కాలనీ వినాయక ఉత్సవ కమిటీ, గౌతమి నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాగ సతీష్ రెడ్డి, కౌసల్య, వేముల, మానే సరళారాణి, కాసం, భవాని, శారద, సావిత్రి, సతీష్, సజిన్, తరుణ్, హరి, కార్తీక్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు తెలంగాణ నూతన కార్యవర్గానికి కొండ విజయ్ కుమార్ అభినందనలు



**శేర్లింగంపల్లి సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :** చందానగర్: ఉపాధ్యాయ సంఘాలు బాధ్యతతో ముందుకు సాగుతూ విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా PRTU (TS) నూతన కార్యవర్గాన్ని శనివారం చందానగర్‌లో ఘనంగా సన్మానించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా సామాల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పెదమారు రాఘవేందర్, గౌరవ అధ్యక్షుడిగా కృష్ణ రెడ్డిని కొండ విజయ్ కుమార్ సన్మానించి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలు ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలిచి, విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జి. హనుమంతు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, శివరాజ్, శేఖర్, అమర్ గౌడ్, అర్చన, సుభాష్, శ్రీనివాస్ రెడ్డి, పాండురంగ రెడ్డి, భీమమ్మ పాల్గొన్నారు.

# అయతి జూనియర్ కాలేజీలో ఘనంగా గణనాథుడి నిమజ్జనం

- విద్యార్థుల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, క్రమశిక్షణ ఎంతో అవసరం...
- ఉత్సవాల ప్రధాన ఉద్దేశం : ఆయాతి కాలేజీ ప్రిన్సిపాల్ సాయికృష్ణా



**మేడ్చల్, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :** విద్యార్థుల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించడమే ఉత్సవాల ప్రధాన ఉద్దేశమని అయతి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సాయికృష్ణా తెలిపారు. భక్తకోటికి ఎదురయ్యే విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలను మేడ్చల్‌లోని అయతి జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సాయి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొం దించడమే ఉత్సవాల ప్రధాన ఉద్దేశమన్నారు. వినాయకుడి ఆశీస్సులతో విద్యార్థులందరూ విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పర్యావరణహితంగా పండుగలను నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఉత్సాహం, ఐక్యతతో నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రావుట్ల గ్రామంలో ఘనంగా చాయ్ పే చర్చ" కార్యక్రమం



**సిరికొండ, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :**
భారతీయ జనతా పార్టీ సిరికొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు రావుట్ల గ్రామంలో ఖుషి శైలేష్ గారు మరియు పోతుగంటి మధు గారి స్వగృహంలో "చాయ్ పే చర్చ" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు బారి సంఖ్యలో పాల్గొని గ్రామంలోని ప్రజా సమస్యలు, మౌలిక వసతులు, గ్రామాభివృద్ధి, ప్రజల అవసరాలు తదితర అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. ఈ సందర్భంగా బి జె పి జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, అభిప్రాయాలు, సూచనలు తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం "చాయ్ పే చర్చ" కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై చర్చించారు. గ్రామాభివృద్ధికి సంబంధించి ప్రజల సూచనలు, అభిప్రాయాలను సేకరించి వాటిని సంబంధిత వేదికల ద్వారా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.ప్రజల మాట వినడం సమస్యలను తెలుసుకోవడం పరిష్కార మార్గాలపై చర్చించడం అనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ప్రజలకు మరింత చేరువగా ఉండేందుకు భారతీయ జనతా పార్టీ సిరికొండ మండల కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.గ్రామ ప్రజలు తమ ప్రాంతంలోని సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సూచనలు మరియు అభిప్రాయాలను నిర్మొహమాటంగా తెలియజేయాలని నాయకులు కోరారు. ప్రజల భాగస్వామ్యంతో స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సిరికొండ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ




**సిరికొండ, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :**
హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయనిసిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి రామకృష్ణ అన్నారు. శనివారం సిరికొండ మండలం లోని గడ్కోల్ గ్రామం లో జరిగిన ప్రెస్ మీట్ లో అయన మాట్లాడుతు ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం ఆ తర్వాత విస్మరించడం పాలకవర్గ పార్టీలకు అలవాటుగా మారిందని అందులో భాగంగానే కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను పూర్తిగా విస్మరించే అన్నారు. 13 ఏళ్లలో అధికారంలో ఉన్న మోడీ దేశ ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి మహిళలకు కార్మికులకు ఏ వర్గానికి కూడా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పట్టించుకోలేదన్నారు. ఎమ్మెస్ పి చట్టం చేస్తానని రైతులను మోసం చేశాడన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు నిరుద్యోగులకు ఇస్తానని ఉన్న ఉద్యోగాలే ఊడగొట్టే ప్రయత్నం చేశాడు అన్నారు. హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న మోడీ ప్రజలపై అనేక పన్నులు విధిస్తూ ప్రత్యక్ష దాడులకు పూనుకున్నదన్నారు. యూపిఐ చార్జీలు మొత్తం ప్రజలకు ఇంకా సమస్యల్లో కూరుకుపోయిన చేశాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారం లోకి రాక ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు చేయకుండా తపించుకున్నారన్నారు. మహిలకు గృహలక్ష్మి , రుణమాఫీ పూర్తి గా జరగలేదు అని, బోనస్ కూడా ఇవ్వకుండా చేతులు దులుపుకున్నారున్నారు.పలు అంశాలపై అవగాహనాను రాజకీయ శిక్షణ తరగతులు సభ్యులకు కల్పించింది అన్నారు. జాతీయ, అంతర్జాతీయ సమస్యలపై చర్చించడం జరిగింది అని, అయన అన్నారు. బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాడానికి ప్రతిఒక్క కార్యకర్త పనిచేయాలని ప్రతినిధులకు పిలుపును ఇచ్చామని అయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, బి బాబన్న, బి కిశోర్, మండల నాయకులు ఎం లింబాద్రి, ఎస్ కిషోర్, ఎం అనీష్, ఎల్ ఆశీస్, జే రాజు లు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటించి నష్టప రిహారం ఇవ్వాలని ధర్పల్లి ఎమ్మార్వో గారికి వినతిపత్రం



**ధర్పల్లి, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :**
రాష్ట్రంలో అనావృష్టి కారణంగా కరువు పరిసితులు ఏర్పడ్డాయి రాష్ట్రంలో 621 మండలాలకు గాను 376 మండలాలు కరువు బారిన పడ్డాయి భూగర్భ జలాలు తగ్గిపోయి బావులలో బోర్లలో నీళ్లు అడుగంటుతున్నాయి గత సంవత్సరం కంటే ఈసారి వరి సాగు 12 లక్షల ఎకరాలు తగ్గింది పత్తి ఇతర మెట్ట పంటలు పూత ఖాతా దశకు వస్తున్న సెప్టెంబర్ నెలలో మరి తక్కువ వర్షాలు పడడం వలన భూమిలో తేమ తగ్గి పైర్ల ఎదుగుదల కూడా ఆగిపోయింది కరువు నివారణ చర్యలు భాగంగా రేషన్ షాపుల ద్వారా పప్పులు నూనె కారం తదితర 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలని కరువు మండలాలను గుర్తించి నష్టన్ని అంచనా వేయాలని రైతులకు జరిగిన నష్టం ప్రతిపాదికపై పరిహారం అందించాలని ఆగిపోయిన మంచిప్ప 21 ప్యాకేజీ పనులను వేగవంతం చేసి 84 వేల ఎకరాలకు నీరు అందించి రైతులను కాపాడాలని రైతు కూలీలకు ప్రభుత్వమిచ్చిన హామీ సంవత్సరానికి 12,000 వేల రూపాయలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్ ఆర్ ఓ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భీంగల్ ఎరియా కార్యదర్శి వి బాల య్య అఖిల భారత రైతు కూలి సంఘం డివిజన్ అధ్యక్షులు మందాపురం నర్సాగౌడ్ ధర్పల్లి మండల అధ్యక్షులు నిమ్మల భూమేష్ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ధర్పల్లి వారాంతపు సంత ప్రాంతంలో మెరుగైన రహదారి సౌకర్యాల కల్పన



**ధర్పల్లి, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :**
ధర్పల్లి మండల కేంద్రంలోని అంగడి బజార్ ప్రాంతంలో నిర్వహించే వారాంతపు సంతలో ప్రజలకు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు శనివారం రహదారి అభివృద్ధి పనులు చేపట్టారు. రోడ్డు బాటను సుగమం చేయడానికి మొరం వేసే పనులను ప్రారంభించారు. ఈ పనులను గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, వీడీసీ చైర్మన్ ఆర్మూర్ రంజిత్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వారాంతపు సంతకు వచ్చే ప్రజలు, దూరప్రాంతాల నుండి వచ్చే వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను నివారించడమే ధ్యేయంగా ఈ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రయాణం, రవాణా సులభతరం చేసేందుకు రహదారి సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 6వ వార్డులో ఘనంగా వినాయక నిమజ్జనం



**షాబాద్,సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :** షాబాద్ గ్రామంలోని 6వ వార్డులో ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూకు భక్తుల్లో విశేష స్పందన లభించింది. లడ్డూ వేలంలో రూ. 35,101లకు బీజేపీ నాయకుడు రాము లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ. .వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం వినాయకుని లడ్డూను సొంతం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించిన నిర్వాహకులను, సహకరించిన వారిని ఆయన అభినందించారు. అనంతరం ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం కొనసాగింది

## సోహం అకాడమీ ఆధ్వర్యంలో రోబోటిక్స్ వర్క్‌షాప్ తెలంగాణ ఆదర్శ పాఠశాల లో ఘనంగా నిర్వహణ



**సిరికొండ, సెప్టెంబరు 20 (జర్నలిస్ట్ ఫైల్) :** సిరికొండలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల & కళాశాలలో శనివారం (19-09-2026) రోజున సోహం అకాడమీ ఆధ్వర్యంలో 8వ, 9వ తరగతి విద్యార్థులకు రోబోటిక్స్‌పై ప్రత్యేక వర్క్‌షాప్ అత్యంత కోలాహలంగా నిర్వహించబడింది.విద్యార్థులలో సాంకేతిక విజ్ఞానం, సృజనాత్మక ఆలోచనలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంపొందించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది.ఈ వర్క్‌షాప్‌లో మొత్తం 106 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని రోబోటిక్స్ ప్రాథమిక అంశాలు, ప్రాక్టికల్ ప్రాజెక్టులపై అవగాహన పెంచుకున్నారు. విద్యార్థుల ప్రతిభ, ఆసక్తిని బట్టి 24 మందిని ప్రత్యేకంగా 'రోబోటిక్స్ క్లబ్'కు ఎంపిక చేశారు. రోబోటిక్స్ క్లబ్ కెప్టెన్‌గా 9వ తరగతి విద్యార్థి శ్రీ ఆదిత్య, వైస్ కెప్టెన్‌గా 8వ తరగతి విద్యార్థి హర్ష వర్ధన్ ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇన్‌చార్జులు సౌమిత్రి, లావణ్య , సోహం అకాడమీ టీం హెడ్ వినయ్ రెడ్డి మరియు అకాడమీ బృంద సభ్యులు పాల్గొని విద్యార్థులకు రోబోటిక్స్ పరిజ్ఞానాన్ని, ప్రత్యక్ష అనుభవాన్ని అందించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యను మరింత చేరువ చేస్తూ, వారిలోని దాగివున్న నైపుణ్యాలను వెలికితీసేందుకు కృషి చేస్తున్న సోహం అకాడమీ యాజమాన్యానికి పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## స్కూల్ ఫస్ట్, సెకండ్ మార్కులు సాధించిన విద్యార్థులు ఫ్లైట్లో ఎగిరారు.

- ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ శంకర్ నాయక్.
- గణిత ఉపాధ్యాయుడు నరేందర్ రెడ్డి.
- విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 20(జర్నలిస్ట్ ఫైల్):**యాచారం మండల పరిధిలో గ్రామ నల్లవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ శంకర్ నాయక్, ఆధ్వర్యంలో ప్రతినెల మూడవ శనివారం రోజున ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సంభాషణ జరుగుతుంది. కావున 2026.10వ తరగతి విద్యార్థులు రాసిన ఎగ్జామ్ లో స్కూల్ ఫస్ట్ మార్కులతో దాసరి మహేష్ 552, సెకండ్ మార్కులు 551 పై చిలుకు మార్కులు సాధించిన వారికి స్కూల్లో గణిత ఉపాధ్యాయుడు నరేందర్ రెడ్డి, దాసరి పర్వతాలువిద్యార్థులకు విమానంలో తిరుపతికి తీసుకువెళ్తామని మాట ఇచ్చారు.తను ఇచ్చిన మాట ప్రకారం పై మార్కులు సాధించిన విద్యార్థి పవన్ కుమార్ కి తిరుపతి తీసుకెళ్లారు.విద్యార్థి తండ్రి ఏమే చంద్రయ్య,పేరెంట్స్ మీటింగ్లో ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఉడుదల జంగయ్య,జి సత్తయ్య,బి రాజు ,జి విజయ్ ,జి మహేష్,రాజు ఎస్.కె అబ్బాస్,స్కూల్ చైర్మన్ రత్నాల పద్మ గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్న వారణం - విశ్వ కారణం



○ వినాయకుడికి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి విశిష్ట పూజలు

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):**"సమస్త వేదాలకు మూలమైన ఓంకార రూపం.. సకల దేవతా సమిష్టి స్వరూపం.. సర్వ విఘ్న సంహారం.. మహా గణపతి అవతారం" అని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. అందుకే ఆయన అనాదిగా "విఘ్న వారణం – విశ్వ కారణం" అంటూ విశ్వ జనులచే విశిష్టమైన ఆది పూజలు అందుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

గుంటూరులో వినాయక చవితి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో నెలకొల్పిన ప్రత్యేక మండపాలలో అనేక రూపాలలో కొలువైన బొజ్జ గణపయ్యను ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి దర్శించుకున్నారు. స్థానిక కేవీపీ కాలనీలో మాజీ కార్పొరేటర్ కాంద్రకుంట గురవయ్య, శ్రీ సిద్ధి విఘ్నేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న వేడుకలలో పాల్గొని వినాయకుడికి విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, భిన్నత్వంలో ఏకత్వమే గణేశ తత్వమని పేర్కొన్నారు. సర్వత్రా సమంగా వ్యాపించిన ఏకీకృత చైతన్యమే ఏకదంత వినాయకుడని తెలిపారు. అందరూ సమదృష్టిని అలవరచుకోవాలని చెప్పే సమిష్టి తత్వం అదేనన్నారు. వ్యక్తిలో శక్తిని, వ్యవస్థలో స్ఫూర్తిని నింపే సద్గుణ గణాలకు అధిపతి గణపతి అన్నారు. విఘ్నాన్నే ఆయుధంగా ప్రయోగించి ఏ కార్యాన్నైనా సానుకూలం చేయగల విజ్ఞుడు విఘ్న నాయకుడని లేళ్ళ అప్పిరెడ్డి వివరించారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, వైసీపీ రాష్ట్ర నేత నూనె ఉమామహేశ్వరరెడ్డి, మాజీ కార్పొరేటర్లు అచ్చాల వెంకటరెడ్డి, గేదెల రమేష్, పడాల సుబ్బారెడ్డి, రోషన్, పార్టీ నేతలు నాగేశ్వరరావు, కేతావత్ రవి, తిరుమలేశ్వరరావు, సాంబయ్య, పవన్, సుర్యానాయక్, అనిల్ నాయక్, మంత్రి మహానంది, జాన్, చిన్న, రేజేటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేరప్రవృత్తిని వీడి చట్టబద్ధంగా జీవించాలి



○ రౌడీషీటర్లు, నేరచరిత్ర ఉన్న వారికి గుంటూరు జిల్లా పోలీసుల కౌన్సెలింగ్

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):**నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు గుంటూరు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, చెడు నడత కలిగిన వారికి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. సంబంధిత ఎస్‌హెచ్‌వోలు వ్యక్తులతో మాట్లాడి వారి ప్రస్తుత పరిస్థితులు, గత నేరచరిత్ర, భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

గతంలో చేసిన తప్పుల నుంచి గుణపాఠాలు నేర్చుకుని ఇకపై నేరాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. కుటుంబ సభ్యుల భవిష్యత్తు, వ్యక్తిగత గౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని చెడు స్నేహాలు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ప్రజల ప్రశాంతతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా, చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్నా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై నిరంతరం నిఘా కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. అదే సమయంలో నేరాలను విడిచిపెట్టి చట్టబద్ధమైన జీవితం గడుపుతున్న వారికి అవసరమైన సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. నేరాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలకు సురక్షితమైన వాతావరణం కల్పించడమే జిల్లా పోలీసుల లక్ష్యమని పేర్కొన్నారు.

## అన్ని కార్యాలయాల్లో పిజిఆర్ఎస్



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)ను సోమవారం జిల్లా, మండల స్థాయిలో అన్ని కార్యాలయాల్లో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ ఆదేశించారు. మీ కోసం వెబ్ సైట్ లోను ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించవచ్చని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పి.జి.ఆర్.ఎస్ టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి అర్జీల వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. ప్రజలు నేరుగా సోమవారం నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు సమర్పించవచ్చని లేదా మీ కోసం వెబ్ సైట్ Meekosam.ap.gov.in(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) లో కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ కు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1100 ను వినియోగించుకొని, అర్జీల పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని సూచించారు. క్యూఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయవచ్చని చెప్పారు.

# ఎస్ఆర్ఎం వర్సిటీలో జాతీయస్థాయి సైన్స్ అండ్ టెక్నాలజీ సమ్మేళనం

○ డిసెంబరు 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహణ

○ ఏపీ ఉన్నత విద్యామండలి భాగస్వామ్యం.. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహకారం

○ విద్యార్థుల కోసం 'విజ్ఞాన్ సేతు' పేరుతో భారీ సైన్స్ ఎగ్జిబిషన్





**విజయవాడ, (జర్నలిస్ట్ ఫైల్ ):**జాతీయ స్థాయిలో సైన్స్, టెక్నాలజీ, పరిశోధన రంగాలకు మరింత ఊతమిచ్చేలా అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మూడు రోజుల జాతీయస్థాయి సైన్స్ అండ్ టెక్నాలజీ సమ్మేళనాన్ని నిర్వహించనుంది. డిసెంబరు 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్న ఈ సమ్మేళనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఆ్రాజఆజు) భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభించింది.

దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, పరిశోధనా రంగ నిపుణులు, పీహెచ్‌డీ పరిశోధకులు, విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొననున్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ సమ్మేళనం వివరాలను వెల్లడించారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధిపై ప్రతి ఏడాది జాతీయస్థాయిలో ప్రత్యేక సదస్సులను నిర్వహించడం ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆనవాయితీగా కొనసాగిస్తోందని వీసీ తెలిపారు. ఈ ఏడాది రాష్ట్ర ఉన్నత విద్యామండలి భాగస్వామ్యంతో సదస్సును మరింత విస్తృత స్థాయిలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమ్మేళనానికి కేంద్ర ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి ప్రొఫెసర్ ఉమేష్ వాగ్మారే ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. దేశంలోని వివిధ ప్రముఖ విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రొఫెసర్లు, పరిశోధనా రంగ నిపుణులు, ప్రముఖ శాస్త్రవేత్తలు సమ్మేళనంలో పాల్గొని తమ పరిశోధనలు, ఆలోచనలు, అనుభవాలను పంచుకోనున్నారని వివరించారు.

**పరిశోధనలకు ప్రత్యేక వేదిక**

ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఇన్‌చార్జి చైర్మన్ ఆచార్య ఎస్. విజయభాస్కరరావు మాట్లాడుతూ, అన్ని రంగాల్లో పరిశోధనలకు పెద్దపీట వేస్తూ శాస్త్రీయ పరిశోధనల విస్తృతికి ఈ సమ్మేళనం ప్రత్యేక వేదికగా నిలవనుందని అన్నారు. ఇలాంటి జాతీయస్థాయి సదస్సులు పరిశోధకుల మధ్య జ్ఞాన మార్పిడికి, కొత్త ఆలోచనలకు దోహదపడటంతో పాటు దేశీయ పరిశోధనా రంగ అభివృద్ధికి తోడ్పడతాయని పేర్కొన్నారు.

సీఎస్ఐఆర్ నేషనల్ ఫిజికల్ లేబొరేటరీ డైరెక్టర్ ఆచార్య ఆచంట వేణుగోపాల్ మాట్లాడుతూ, జాతీయస్థాయిలో సైన్స్ అండ్ టెక్నాలజీ సదస్సులను నిర్వహించడంలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు.

**యునైట్స్ గ్లోబల్ ఇన్నోవేషన్ సొసైటీ' ఏర్పాటు**

సైన్స్ అండ్ టెక్నాలజీ సమ్మేళనం నిర్వహణతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో నిరంతర సహకారం, పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో 'యునైట్స్ గ్లోబల్ ఇన్నోవేషన్ సొసైటీ'ని ఏర్పాటు చేశారు.

సొసైటీ అధ్యక్షుడిగా సీఎస్ఐఆర్ నేషనల్ ఫిజికల్ లేబొరేటరీ డైరెక్టర్ ఆచార్య ఆచంట వేణుగోపాల్, ఉపాధ్యక్షుడిగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ థాపా, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ మంగళంపల్లి కిరణ్, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ ఆర్. మహేష్, కోశాధికారిగా డాక్టర్ సభ్యసాచి ముఖోపాధ్యాయను నియమించారు. వీరితో పాటు వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన మరో పది మంది కార్యవర్గ సభ్యులుగా వ్యవహరించనున్నారు.

ఈ సందర్భంగా యునైట్స్ గ్లోబల్ ఇన్నోవేషన్ సొసైటీ ఏర్పాటును తెలియజేసే పోస్టర్‌ను అతిథులు ఆవిష్కరించారు.

**10 వేల మంది విద్యార్థులకు 'విజ్ఞాన్ సేతు'**

సైన్స్ అండ్ టెక్నాలజీ సమ్మేళనంతో పాటు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, పరిశోధన పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో 'విజ్ఞాన్ సేతు' పేరుతో భారీ సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు 10 వేల మంది విద్యార్థులు ఈ ప్రదర్శనను సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇస్రో, డీఆర్డీవో తదితర జాతీయ సంస్థలకు చెందిన నూతన పరిశోధనలకు సంబంధించిన యంత్రాలు, పరికరాలు, సాంకేతిక నమూనాలను ప్రదర్శనలో అందుబాటులో ఉంచనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ హెల్త్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కేపీ సునీత 'విజ్ఞాన్ సేతు' సైన్స్ ఎగ్జిబిషన్‌కు కోఆర్డినేటర్‌గా వ్యవహరించనున్నారు.

ఈ సందర్భంగా 'విజ్ఞాన్ సేతు'తో పాటు జాతీయస్థాయి సైన్స్ అండ్ టెక్నాలజీ సమ్మేళనం పోస్టర్లను అతిథులు ఆవిష్కరించారు.

కార్యక్రమంలో తిరువనంతపురం ఐఐఎస్ఈఆర్ డైరెక్టర్ డాక్టర్ విజయమోహన్ పిళ్లై, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ థాపా, హైదరాబాద్ ఐఐటీ ప్రొఫెసర్ చిల్లా మల్లారెడ్డి, ప్రొఫెసర్ సోమా వేణుగోపాలరావు, ఐఐటీ ముంబై ప్రొఫెసర్ శోభా శుక్లా, ఎస్ఆర్ఎం డీన్ డాక్టర్ టామి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ అతిథులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

## సిటీ ఎకనామిక్ రీజియన్ నమూనాలో సమగ్ర అభివృద్ధిని సాధించాలి




**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్ ):** అమరావతి రాజధాని పరిధిలోని మంగళగిరి ఐటీ పార్క్, ఎయిమ్స్ వంటి సంస్థలతో పాటు జిల్లాలోని గుంటూరు, తెనాలి మునిసిపాలిటీలు, ఎంఎస్ఎంఈ రంగాలను అనుసంధానిస్తూ 'సిటీ ఎకనామిక్ రీజియన్' నమూనాలో సమగ్ర అభివృద్ధిని సాధించాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పిలుపునిచ్చారు.

ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అమరావతి ఎకనామిక్ రీజియన్ మాస్టర్ ప్లాన్, జిల్లా ఆర్థికాభివృద్ధి ప్రణాళికపై జిల్లా అధికారులు, నాలెడ్జ్ పార్ట్‌నర్స్ ప్రతినిధులతో ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాలో ఆర్థికాభివృద్ధికి ఉన్న అవకాశాలు, సన్‌రైజ్ రంగాలు, సేవా రంగాల ప్రాధాన్యతపై సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మిర్చి, పసుపు వంటి పంటల ముడి ఎగుమతులకే పరిమితం కాకుండా, స్థానికంగానే ఫుడ్ ప్రాసెసింగ్, గ్రేడింగ్, విలువల పెంపు యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. కృష్ణా నదీ తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకుంటూ పర్యాటక రంగాన్ని విస్తరించాలని సూచించారు. వికసిత్ భారత్ 2047, స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు సాధించేందుకు పటిష్టమైన ప్రాజెక్ట్ డీపీఆర్‌లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే నెలలో విజయవాడలో జరగనున్న ప్రాంతీయ సదస్సు లక్ష్యంగా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి పి. శేష శ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి ఎం. పద్మావతి, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ నరసింహారావు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు పి. సత్యనారాయణ చౌదరి, నాలెడ్జ్ పార్ట్‌నర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిమఠం దేవస్థానంలో అవినీతి-ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీపై చర్యలు



**బ్రహ్మంగారిమఠం( జర్నలిస్ట్ ఫైల్):** లిరాష్ట్ర దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు కుప్పాల శ్రీనాథరెడ్డి ఆరోపణలి లి బ్రహ్మంగారిమఠం దేవస్థానంలో పూర్వపు పీఠాధిపతి మరణానంతరం నిర్వహణ కోసం వచ్చిన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ భారీ అవినీతి,అక్రమాలకు పాల్పడ్డారని రాష్ట్ర దేవాలయాల సంరక్షణ సమితి అధ్యక్షుడు కుప్పాల శ్రీనాథ్ రెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన బ్రహ్మంగారిమఠంలో విలేఖరులతో మాట్లాడుతూ..

మఠంలోని ఆదాయం,ఆదాయ వనరులు,అలాగే సీజీఎఫ్ నిధుల్లో భారీ అక్రమాలు జరిగాయని ఆయన విమర్శించారు. ఈ అక్రమాలపై మంత్రి దృష్టికి,సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడు విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారని,అయితే ఏళ్లు గడుస్తున్నా విచారణ పేరుతోనే కాలయాపన చేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు.

భక్తుల కానుకలతో నడిచే దేవాలయంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదు వస్తే వెంటనే విచారించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత దేవదాయ శాఖపై ఉందని,కానీ ఇక్కడ అలాంటి ప్రయత్నమే జరగడం లేదని అన్నారు. "మేము,మా సిబ్బంది ఏమైనా చేస్తాము,మాపై ఎలాంటి చర్యలు ఉండవు" అన్నట్లుగా ఎండోమెంట్ అధికారుల తీరు ఉందని ఆరోపించారు.

భక్తులు సమర్పించిన నిధులకే రక్షణ లేకపోతే భక్తులు ఇక కానుకలు ఎలా వేస్తారని ఆయన ప్రశ్నించారు. శంకర్ బాలాజీపై అనేక చోట్ల అవినీతి ఆరోపణలు ఉన్నాయని,రుజువులతో సహా చూపించినా జిల్లా కలెక్టర్ సైతం చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటని నిలదీశారు. దీంతో భక్తులు ప్రభుత్వ యంత్రాంగంపైనే నమ్మకం కోల్పోతున్నారన్నారు.

ఒక్క ఫిట్ పర్సన్ కోసం ఎండోమెంట్ శాఖకు చెడ్డ పేరు వస్తున్నా అతన్ని వెనకేసుకురావడం దౌర్భాగ్యమని అన్నారు.

కడపలో ఏసీ కార్యాలయం ఏర్పాటు కోసం మఠం నిధుల నుంచి దాదాపు రూ.5 లక్షలు తీసుకెళ్లడంపై,అలాగే ధ్వజస్తంభం చుట్టూ నిర్మాణం కోసం ఓ భక్తుడు సమర్పించిన రూ. 1.50 లక్షలను,పోలేరమ్మ నూతన విగ్రహం కోసం కందిమల్లాయపల్లె గ్రామ ప్రజలు విరాళంగా ఇచ్చిన రూ. 60 వేలను కూడా సొంత ఖాతాలో జమ చేసుకోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అలాగే పోలేరమ్మ తల్లి గుడిలో రెండుసార్లు హుండీల దొంగతనం జరిగితే ఇంతవరకు అతి గతి లేదని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. చివరికి దేవాలయాల పరిస్థితి ఏమవుతుందోనని ఆయన ఆందోళన చెందారు.

ఇది దేవాలయాల పేరుతో దోపిడీకి పరాకాష్ట అని,భక్తుల సొమ్మును రక్షించడంలో దేవదాయ శాఖ 10 శాతం కూడా బాధ్యత నిర్వర్తించలేదనడానికి ఇదే నిదర్శనమని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే శంకర్ బాలాజీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు చంద్ర ఓబుల్ రెడ్డి,బీజేపీ ఓబీసీ మండల మోర్చా అధ్యక్షుడు సారే రామానాయుడు,జిల్లా బిజెపి ఓబీసీ కార్యవర్గ సభ్యులు చంద్రకాంతం ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా సీఎం సహాయ నిధి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



○ 139 మంది కుటుంబాలకు 1.08 కోట్లు సహాయం అందజేత

**వినుకొండ( జర్నలిస్ట్ ఫైల్):** ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం వినుకొండ చీఫ్ విప్ కార్యాలయంలో సీఎం సహాయ నిధులు చెక్కులు పంపిణీ చేశారు. వినుకొండ నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో 139 మంది కుటుంబాలకు 1.08 కోట్లు సీఎం సహాయ నిది చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మాట్లాడుతూ రెండేళ్ల కూటమి పాలనలో వినుకొండ నియోజకవర్గం లోని 2334 మంది లబ్ధిదారులకు 16.55 కోట్ల రూపాయలు సీఎం సహాయని అందించి ఆయా కుటుంబాలను ఆదుకోవడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న పేదలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, వైద్య తదితర అత్యవసర అవసరాల్లో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నా మని, ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వామ్యం మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకుంటూ మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయిస్తుంటే ఓర్వలేని వైసిపి అబద్ధపు ప్రచారాలతో విషయం చెబుతుందని అలాంటి దుష్టశక్తులను ప్రజలు అడ్డుకొని తిప్పి కొట్టాలని కోరారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు , కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా



**బ్రహ్మంగారిమఠం( జర్నలిస్ట్ ఫైల్):** మండలంలోని పలుగురాళ్లపల్లెలో 5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ను శుక్రవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ లాంఛనంగా ప్రారంభించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో పీఎం కుసుం యోజన ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ పథకం కింద ఏర్పాటుచేసిన సోలార్ ప్లాంట్ ద్వారా రోజుకు 10వేలయూనిట్ ల విద్యుత్ ని 1250 విద్యుత్ సర్వీసులతో పాటు 2300 గృహాలకు వినియోగించుకునేలా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులతో పాటు మేఘ సోలార్ సంస్థ ప్రతినిధులతో కలిసి ప్లాంట్ పనితీరు ను పరిశీలించారు. ఈ సౌర విద్యుత్ ద్వారా రైతులకు నాణ్యమైన సౌర విద్యుత్ అందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీ డి సి ఎల్ ఎస్ ఇ,డి ఇ, ఎ ఇ మేఘ ఇంజనీరింగ్ సంస్థ జనరల్ మేనేజర్ శ్రీనివాసులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జునరెడ్డి ఎంపీపీ వీరనారాయణరెడ్డి సొసైటీ బ్యాంక్ చైర్మన్ వెల్లటూరి సాంబశివరెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్యం నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలి

○ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథంతో పాటు సామాజిక బాధ్యత పెరగాలి

○ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు ప్రొఫెసర్ పొన్నెకంటి జోసఫ్ రత్నకర్

○ డాన్ బాస్కో పాఠశాలలో ఘనంగా అకడమిక్ ఎక్స్‌పో



**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** భావి తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే బాల్యం నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జియాలజీ విభాగం హెచ్ఓడీ, బీఓఎస్ చైర్మన్ ప్రొఫెసర్ పొన్నెకంటి జోసఫ్ రత్నకర్ అన్నారు. విద్యతో పాటు శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, సామాజిక బాధ్యతను పెంపొందించేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. యర్రబాలెంలోని డాన్ బాస్కో ఈఎం స్కూల్ (ఐసీఎస్ఈ)లో శనివారం నిర్వహించిన అకడమిక్ ఎక్స్‌పోలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థుల వినూత్న ప్రాజెక్టులు, శాస్త్రీయ ప్రయోగాలను పరిశీలించి అభినందించారు.

'లెట్ ఇన్నోవేషన్ బీ యువర్ ప్యాషన్' అనే థీమ్‌తో నిర్వహించిన ఈ అకడమిక్ ఎక్స్‌పోలో నర్సరీ నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు వివిధ అంశాలపై రూపొందించిన వినూత్న ప్రాజెక్టులు, శాస్త్రీయ ప్రయోగాలు, నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, విద్యను ఆచరణాత్మకంగా అన్వయించుకునేలా ఎక్స్‌పో దోహదపడింది.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ జోసఫ్ రత్నకర్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే విద్యార్థులు తమలోని ప్రతిభను ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించడం అభినందనీయమన్నారు. నర్సరీ స్థాయి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే ఎన్నో వినూత్న ఆలోచనలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, సహజ వనరుల సంరక్షణతో పాటు భవిష్యత్‌లో ఎదురయ్యే పర్యావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను విద్యార్థులు తమ ప్రాజెక్టుల ద్వారా చక్కగా వివరించారని ఆయన అన్నారు. ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థులకే కాకుండా సాధారణ ప్రజల్లోనూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న జ్ఞానం, ప్రతిభ, సృజనాత్మకతను వెలికితీసి సమాజానికి పరిచయం చేస్తున్న పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. విద్యార్థులకు ఇటువంటి వేదికలు కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.

**విద్యార్థుల ప్రతిభకు వేదిక**

మంగళగిరి, విజయవాడ పరిసర ప్రాంతాల్లోని పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎక్స్‌పోను సందర్శించి విద్యార్థుల ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకించారని చెప్పారు. ఎక్స్‌పోలో అన్ని సబ్జెక్టులకు సంబంధించిన విద్యా ప్రదర్శనలు, శాస్త్రీయ ప్రయోగాలు, వినూత్న ప్రాజెక్టులు, నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులు స్వయంగా రూపొందించిన ప్రాజెక్టులను సందర్శకులకు వివరిస్తూ తమలోని ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, సంరక్షకులు అభినందించి ప్రోత్సహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ చిన్నబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంరక్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## పోలీస్ శాఖలో పోస్టులు పెంచాలి



○ మంత్రి నారా లోకేష్‌కు నిరుద్యోగ యువత వినతి

**కాకినాడ రూరల్( జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ఎస్సై, కానిస్టేబుళ్ల పోస్టుల సంఖ్యను మరింత పెంచాలని కోరుతూ పోలీస్ ఉద్యోగాల అభ్యర్థులు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఏళ్ల తరబడి పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న తమకు మరిన్ని అవకాశాలు కల్పించాలని వారు మంత్రిని కోరారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఉంటుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇందులో భాగంగానే పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను ప్రకటించామని చెప్పారు. ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించి, వారికి బంగారు భవిష్యత్ అందించడమే తమ ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వరుసగా భర్తీ చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పోలీస్ ఉద్యోగాల పోస్టుల సంఖ్య పెంచాలన్న అభ్యర్థుల విజ్ఞప్తిని కూడా పరిగణనలోకి తీసుకుని చర్చిస్తామని నారా లోకేష్ వారికి భరోసా ఇచ్చారు. ప్రతి ఏడాది క్రమ పద్ధతిలో పోస్టుల భర్తీ ఉంటుందని తెలిపారు. ఉద్యోగాల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న యువతకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

## నంది నాటకోత్సవాలకు షెడ్యూల్ ఖరారు

○ సెప్టెంబరులో నోటిఫికేషన్.. జనవరిలో తెనాలిలో పోటీలు, అవార్డుల ప్రదానం

○ నంది అవార్డుల నిబంధనల్లో కీలక సవరణలు.. బాలల, కళాశాల నాటికలకు అదనపు అవార్డులు

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** నంది నాటకోత్సవాలు-2025, కందుకూరి పురస్కారాలు-2026 నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేయడంతోపాటు నంది థియేటర్ అవార్డుల నిబంధనల్లో పలు కీలక సవరణలు చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన (ఐ అండ్ పీఆర్) శాఖ శనివారం జీవో ఆర్టీ నంబర్లు 1826, 1827 జారీ చేసింది. నంది నాటకోత్సవాలు, కందుకూరి పురస్కారాల కార్యక్రమాలను తెనాలిలో నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతించింది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 2026లో నోటిఫికేషన్లు, అక్టోబరులో కమిటీల ఏర్పాటు, డిసెంబరులో ప్రాథమిక పరిశీలన ఫలితాలు, అవార్డుల ప్రకటన చేపట్టనున్నారు. నంది నాటకోత్సవాల తుది పోటీలు, అవార్డుల ప్రదానోత్సవాన్ని 2027 జనవరిలో తెనాలిలో నిర్వహించనున్నారు. కందుకూరి పురస్కారాల ప్రదాన కార్యక్రమం కూడా అదే నెలలో తెనాలిలో జరగనుంది.

**2023 ఆగస్టు 6 నుంచి ప్రదర్శనలకు అవకాశం :** 2023 ఆగస్టు 6 నుంచి నంది నాటకోత్సవాల నోటిఫికేషన్ జారీ చేసే తేదీ వరకు వివిధ పరిషత్‌లలో ప్రదర్శించిన నాటకాలు, నాటికలను నిర్దేశిత కేటగిరీల్లో ఎంట్రీలుగా సమర్పించుకోవచ్చు. ఈ కాలంలో ఏ పరిషత్‌లోనూ ప్రదర్శించని నాటకాలు, నాటికలను నంది నాటకోత్సవాల కోసం కొత్త ఎంట్రీలుగా పరిగణిస్తారు. కొత్త ఎంట్రీలుగా పరిగణించే వాటికే రచయితల పారితోషికానికి అర్హత ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2023, 2024, 2025 సంవత్సరాల్లో తొలిసారిగా ప్రచురితమైన నాటక రంగానికి సంబంధించిన పుస్తకాలను ఉత్తమ నాటక పుస్తకం పోటీకి సమర్పించుకోవచ్చు. మూడు సంవత్సరాల ఎంట్రీలను కలిపి పరిశీలించి ఒక అవార్డు అందించనున్నారు.

**బాలల, కళాశాల నాటికలకు కొత్త అవార్డులు:** నంది థియేటర్ అవార్డుల నిబంధనల్లో చేసిన సవరణల్లో భాగంగా బాలల నాటికలు, కళాశాల/విశ్వవిద్యాలయ నాటికలకు అదనపు అవార్డులను ప్రవేశపెట్టారు. బాలల నాటికల విభాగంలో ఉత్తమ ప్రదర్శన, దర్శకుడు, రచయిత, బాల నటుడు/నటి అవార్డులతోపాటు ఉత్తమ సంగీతం, మేకప్, స్టేజ్ డెకరేషన్, లైటింగ్, జ్యూరీ అవార్డులను ఇవ్వనున్నారు. కళాశాల/విశ్వవిద్యాలయ నాటికల విభాగంలోనూ ఉత్తమ సంగీతం, మేకప్, స్టేజ్ డెకరేషన్, లైటింగ్, జ్యూరీ అవార్డులను ప్రవేశపెట్టారు.

**ఐదు ప్రత్యేక జ్యూరీ అవార్డులు:** ఇకపై పద్య నాటకం, సాంఘిక నాటకం, సాంఘిక నాటిక, బాలల నాటిక, కళాశాల/విశ్వవిద్యాలయ నాటిక విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున ఐదు ప్రత్యేక జ్యూరీ అవార్డులు సిఫారసు చేసే అవకాశం ఉంటుంది. పద్య నాటకాలను పోటీకి గరిష్ఠంగా మూడుసార్లు సమర్పించుకోవచ్చు. అయితే ఒక పద్య నాటకం ప్రథమ, ద్వితీయ, తృతీయ ఉత్తమ ప్రదర్శన లేదా ప్రత్యేక జ్యూరీ అవార్డు పొందిన తర్వాత అదే నాటకాన్ని భవిష్యత్తులో మళ్లీ పోటీకి సమర్పించేందుకు అవకాశం ఉండదు.

**ఐదు నాటక పరిషత్తులకు రంగస్థల పురస్కారాలు**

రంగస్థల అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఐదు నాటక పరిషత్తులకు రంగస్థల పురస్కారాలు అందించనున్నారు. స్థానమ్ నరసింహారావు, ఆచార్య ఆత్రేయ, డాక్టర్ గరికపాటి రాజారావు, బందారు రామారావు, డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి పేర్లతో ఒక్కో పురస్కారం ఇవ్వనున్నారు. ఒక్కో పురస్కారానికి రూ.1 లక్ష నగదు, ప్రత్యేక జ్ఞాపిక, శాలువా, ప్రశంసాపత్రం అందించనున్నారు.

**స్క్రూటినీకి 38 ఎంట్రీలు:** ప్రాథమిక పరిశీలనలో గరిష్ఠంగా 10 పద్య నాటకాలు, 6 సాంఘిక నాటకాలు, 12 సాంఘిక నాటికలు, 5 బాలల నాటికలు, 5 కళాశాల/విశ్వవిద్యాలయ నాటికలు ఎంపిక చేయనున్నారు. మొత్తం 38 ఎంట్రీలకు స్క్రూటినీ స్థాయిలో అవకాశం ఉంటుంది.

**విద్యా సంస్థల సహకారంతో పోటీలు:** బాలలతో పాటు కళాశాలలు, విశ్వవిద్యాలయాల విభాగాల్లో పోటీలు, నాటక ప్రదర్శనలను తగిన విద్యా సంస్థల సహకారంతో నిర్వహించనున్నారు. ప్రతి నంది నాటకోత్సవం ముగింపు రోజున కళాకారులు, నాటక సమాజాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించనున్నారు.

**వ్యక్తిగత అవార్డుపైనా మార్పు:** ఒక వ్యక్తిగత అవార్డు విభాగంలో ఒకరి కంటే ఎక్కువ మంది భాగస్వాములై ఉన్నప్పటికీ ఇకపై అవార్డును ఒక్క వ్యక్తికే అందించనున్నారు. నంది, నగదు పురస్కారం కూడా సంబంధిత వ్యక్తికే ఇవ్వాలని నిబంధనను సవరించారు. నాటక స్క్రిప్టులు లేదా ప్రదర్శనలకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే దరఖాస్తుల చివరి తేదీ నుంచి వారంలోగా ఏపీఎస్ఎఫ్‌టీవీటీడీసీకి లిఖితపూర్వకంగా తెలియజేయాలి. వీటిని పరిశీలించేందుకు కార్పొరేషన్ కమిటీని ఏర్పాటు చేయనుంది. ఇతర రాష్ట్రాలకు చెందిన నాటక సమాజాలు, వ్యక్తులు నంది థియేటర్ అవార్డుల పోటీలకు దరఖాస్తు చేసుకునే నిబంధనను కూడా సవరించారు. ఏపీకి చెందిన నాటక సమాజాలు ప్రాథమిక పరిశీలన, తుది పోటీల్లో స్క్రూటినీ ప్యానల్/జ్యూరీ సమక్షంలో ప్రదర్శనలు ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. నంది నాటకోత్సవాలు-2025, కందుకూరి పురస్కారాలు-2026 నిర్వహణకు సంబంధించిన నగదు పురస్కారాలు, లాజిస్టిక్స్, ఇతర వ్యయాలను గ్రాంట్-ఇన్-ఎయిడ్ బడ్జెట్ కేటాయింపుల నుంచి భరించనున్నారు. కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏపీ స్టేట్ ఫిల్మ్, టెలివిజన్ అండ్ థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. అలాగే నంది థియేటర్ అవార్డుల నిబంధనల్లో అవసరమైన సవరణలు చేసే అధికారం ఇకపై కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌కు కాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికే ఉంటుందని తాజా ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ఎన్జీజీవో సంఘ లక్ష్యం





○ డిమాండ్ల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

○ పరిష్కారమైన డిమాండ్లపై ఉత్తర్వులు, వాటి అమలు మన ప్రధాన బాధ్యత

○ పరిష్కారం కాని సమస్యల సాధనకు ఎన్జీజీవో సంఘం కృషి

○ డిసెంబర్ 12న చలో ఢిల్లీని జయప్రదం చేయండి

○ సమస్యల సాధనపై రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు రాష్ట్ర కార్యవర్గం సన్మానం

**విజయవాడ, (జర్నలిస్ట్ ఫైల్ ):** సెప్టెంబర్ 5, 2026న ముఖ్యమంత్రితో జరిగిన చర్చల్లో భాగంగా ఉద్యోగుల సమస్యలైన పీఆర్సీ కమిటీ నియామకం, రెండు డీఏల మంజూరు, హెల్త్ కార్డుల కాంట్రిబ్యూషన్ చెల్లింపు, సరెండర్ లీవుల చెల్లింపు హర్షదాయకమని, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, వీటికి కృషి చేసిన రాష్ట్ర సంఘ అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణకు రాష్ట్ర కార్యవర్గం అభినందనలు తెలియజేసింది.

స్థానిక గాంధీనగర్‌లోని ఎన్జీజీవో అసోసియేషన్ రాష్ట్ర సంఘ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర సంఘం కార్యవర్గ సమావేశానికి అన్ని జిల్లాల నుంచి అధ్యక్ష, కార్యదర్శులు మరియు రాష్ట్ర సంఘం ఎన్జీజీవో నాయకులు హాజరై, ఈ నెలలో జరిగిన ప్రస్తుత పరిస్థితులు, పరిణామాలు మరియు ఉద్యోగ డిమాండ్లపై చర్చించుట జరిగింది.

ఉద్యోగులకు సంబంధించిన డిమాండ్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, పరిష్కారం దిశగా ముఖ్యమంత్రి సమావేశంలో హామీ ఇచ్చిన ప్రతి సమస్యకు ఉత్తర్వులు జారీ చేయించడం, వాటిని అమలు చేయించడం ఏపీ ఎన్జీజీవో సంఘ ప్రధాన కర్తవ్యం అని తెలిపారు.

అలాగే ముఖ్యమంత్రి సమావేశంలో చర్చించిన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్ల గురించి, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని రాష్ట్ర కార్యవర్గం అభిప్రాయపడింది.

రాష్ట్ర కార్యవర్గానికి అధ్యక్షత వహించిన అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ 12 లక్షల మంది ఉద్యోగులకు ప్రధాన బాధ్యత వహిస్తున్న ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ మరియు ఏపీ జేఏసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిర్ణయాత్మకమైన పాత్రను దశాబ్దాల తరబడి పోషిస్తుందని, ఇప్పుడు కూడా డిమాండ్ల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి వాటిని సాధించడంలో అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. అడిషనల్ క్వాంటం పెన్షన్ మంజూరు చేయడం వలన 4 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. రెండు డీఏలను ఒకేసారి విడుదల చేయటం, వాటిని కూడా సెప్టెంబర్ నెల జీతం నుంచే అమలు చేసి, అక్టోబర్ 1వ తేదీన చెల్లించేలా చేయటం ముదావహమని తెలిపారు.

హెల్త్ కార్డుల విషయంలో ఉద్యోగుల కాంట్రిబ్యూషన్, ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్‌ను నేరుగా హెల్త్ ట్రస్ట్‌కు బదిలీ చేయటం మంచి మార్పుకు సంకేతమని, దీనివలన హెల్త్ కార్డుల ప్రక్రియ సరైన దారిలో పడుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 24 లక్షల మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డుల వ్యవస్థ సక్రమంగా పనిచేయాలని కోరుకుంటున్నారని, ఆ దిశగా సంఘం కృషి చేస్తుందని తెలిపారు.

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సంబంధించి నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ అమలు చేయాలని ముఖ్యమంత్రిని కోరామని, త్వరలోనే పరిష్కరించాలని కోరామని, అతి త్వరలోనే ఉత్తర్వులు వస్తాయని తెలియజేశారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం చేయాలని, ఇంటీరిమ్ రిలీఫ్ కూడా మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరమని తెలిపారు.

అలాగే డిసెంబర్ 12న ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం జరుగుతుందని, ఉద్యోగుల వేతన సవరణ, పీఎఫ్ఆర్‌డీఏ బిల్లు రద్దు, ఓపీఎస్ అమలు, దేశవ్యాప్తంగా కాంట్రాక్టు విధానంపై కేంద్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసే దిశగా ఒక పాలసీని తేవాలన్న డిమాండ్లతో ఈ కార్యక్రమం జరుగుతుందని, కనుక 26 జిల్లాల సభ్యులందరూ చలో ఢిల్లీ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అలపర్తి విద్యాసాగర్ మరియు డీవీ రమణలు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సంవత్సర కాలం పూర్తయినందువలన వారు సాధించిన విజయాలను మరియు సంఘ విశిష్టతను, చరిత్రను తెలియజేస్తూ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో ప్రచురించిన బ్రోచర్‌ను విడుదల చేశారు.

25 వేల కోట్లకు పైగా పాత బకాయిల చెల్లింపు, 11 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులను సీపీఎస్ నుంచి ఓపీఎస్ పరిధిలోకి తీసుకురావడం, ప్రభుత్వ రంగ సంస్థల, గురుకుల పాఠశాల ఉద్యోగులకు 60 నుంచి 62 సంవత్సరాల పదవీ విరమణ వయసు పరిమితి పెంపు, పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ 8 వేల మందికి వర్తించే విధంగా ఆమోదం, సెప్టెంబర్ 5న ముఖ్యమంత్రి సమావేశంలో జరిగిన డిమాండ్ల పరిష్కారంలో అలపర్తి విద్యాసాగర్ మరియు డీవీ రమణల కృషిని రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. తదుపరి రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సమస్యలు, ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో వస్తున్న సమస్యలు, ఈ-ఎస్ఆర్‌లో వస్తున్న సమస్యలు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల పని విధానంలో ఉన్న ఇబ్బందులు తదితర అంశాలపై విస్తృతమైన చర్చ జరిగింది.

సంఘ కౌన్సిల్ నిర్మాణం జరగాలని, రాష్ట్ర సంఘ భవనాన్ని వెను వెంటనే నిర్మించాలని, జనవరి నెలలో ఆవిష్కరించవలసిన డైరీ మరియు క్యాలెండర్ల కోసం కమిటీల నిర్మాణం కూడా జరిగింది.

# రెవెన్యూ శాఖ గౌరవాన్ని కాపాడేలా పనిచేస్తాం

○ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

○ ఆరోసారి ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడిగా బొప్పరాజు వెంకటేశ్వర్లు

○ మూడోసారి ప్రధాన కార్యదర్శిగా చేబ్రోలు కృష్ణమూర్తి ఏకగ్రీవ ఎన్నిక



**విజయవాడ, (జర్నలిస్ట్ ఫైల్ ):** రెవెన్యూ శాఖ గౌరవాన్ని కాపాడేలా బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంతో పాటు ఉద్యోగుల హక్కులు, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీఆర్ఎస్ఏ) నూతన రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చేబ్రోలు కృష్ణమూర్తి తెలిపారు. విజయవాడ రెవెన్యూ భవన్‌లో ఆదివారం జరిగిన ఏపీఆర్ఎస్ఏ 18వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా పి.వి. కృష్ణారావు, సహాయ ఎన్నికల అధికారిగా ఇ. ఫణికుమార్ వ్యవహరించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా గొట్టాపు శ్రీరామూర్తి, కోశాధికారిగా ఆర్.ఎన్. ధివాకర్‌తో పాటు మరో 26 మందిని రాష్ట్ర కార్యవర్గంలోని వివిధ బాధ్యతలకు ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

సమావేశానికి ముందు రెవెన్యూ భవన్‌లో అసోసియేషన్ జెండాను ఆవిష్కరించి, కా. తోట సుధాకర్ ప్రసాద్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ఎన్నికలకు నామినేషన్లు సమర్పించి కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొప్పరాజు, చేబ్రోలు కృష్ణమూర్తి మాట్లాడుతూ భూ రికార్డుల ఆధునీకరణలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. వెబ్‌ల్యాండ్ ద్వారా భూ రికార్డుల డిజిటలైజేషన్, వివిధ ధ్రువీకరణ పత్రాల జారీ, ఇతర సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. మొబైల్ ఫోన్ ద్వారానే రెవెన్యూ సేవలు పొందే విధానం మరింత విస్తరించిందన్నారు. భూ రికార్డుల్లో ఖచ్చితత్వాన్ని పెంచడం, భూ వివాదాలను తగ్గించడం, భూ యజమానులకు నమ్మకమైన, పారదర్శకమైన రికార్డులు అందించడమే రెవెన్యూ ఉద్యోగుల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అనధికారిక లావాదేవీలను నియంత్రించడం, రికార్డుల భద్రతను పెంచడం, అక్రమ మార్పులకు అవకాశం లేకుండా డిజిటల్ లాకింగ్ వంటి వ్యవస్థలను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

22-ఏ నిషేధిత భూముల జాబితా, డాటెడ్ ల్యాండ్స్ తదితర భూ సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు రెవెన్యూ యంత్రాంగం బాధ్యతాయుతంగా సహకరిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ స్థాయిలో ఉన్న కొన్ని అధికారాలను రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లకు అప్పగించిన నేపథ్యంలో ఈ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా ప్రతి ఉద్యోగి పనిచేయాలని కోరారు. ఖాళీగా ఉన్న గ్రేడ్-1 వీఆర్వో పోస్టులకు అర్హత కలిగిన గ్రేడ్-2 వీఆర్వోలకు పదోన్నతులు కల్పించాలని, అర్హత కలిగిన గ్రేడ్-1 వీఆర్వోలకు వారి వాటా ప్రకారం సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు ఇవ్వాలని కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వీఆర్ఏల వేతనాన్ని నెలకు రూ.21 వేలుగా పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రెవెన్యూ ఉద్యోగుల సర్వీసు సమస్యల పరిష్కారంలో అసోసియేషన్ ఇప్పటివరకు చేసిన కృషిని నాయకులు వివరించారు. 239 సంవత్సరాల చరిత్ర కలిగిన రెవెన్యూ శాఖకు ప్రత్యేకంగా జూన్ 20న 'రెవెన్యూ డే' నిర్వహించేలా ప్రభుత్వ ఉత్తర్వులు సాధించామని తెలిపారు. 58 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లకు పదోన్నతులు, 2019 నుంచి 2024 వరకు ప్యానళ్ల ఏర్పాటు, 2018-19 నుంచి 2025-26 వరకు ఏడు డిప్యూటీ తహసీల్దార్ ప్యానళ్లకు ఆమోదం, 2022 నుంచి 2025-26 వరకు సుమారు 250 డిప్యూటీ కలెక్టర్ పదోన్నతులు, 116 మందికి డిప్యూటీ కలెక్టర్లుగా అడహాక్ పదోన్నతులు, 296 మంది డిప్యూటీ తహసీల్దార్లకు తహసీల్దార్లుగా పదోన్నతులు సాధించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని కలెక్టరేట్లకు యూనిఫాం క్యాడర్ స్ట్రెంగ్త్ తీసుకురావడానికి కృషి చేసి సాధించినట్లు తెలిపారు. భవిష్యత్తులో అన్ని కేటగిరీల ఉద్యోగుల పదోన్నతులు, సర్వీసు సమస్యలు, ఖాళీల భర్తీ, పని ఒత్తిడి తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 2017లో 17 సంఘాలతో ప్రారంభమైన ప్రస్థానం 2026 నాటికి 94 డిపార్ట్‌మెంట్ సంఘాల భాగస్వామ్యంతో రాష్ట్రంలో అతిపెద్ద జేఏసీగా విస్తరించిన సందర్భంగా రూపొందించిన లిలి'విజయ ప్రస్థానం స్పెషల్ బులెటిన్'లిలిను విడుదల చేశారు. బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపీ జేఏసీ అమరావతి సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోసియేట్ టి.వి. ఫణిపేర్రాజు, కోశాధికారి తిమ్మసర్తి నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. కిశోర్ కుమార్, ప్రచార కార్యదర్శి ఆర్. శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ బత్తిర రామకృష్ణ తదితరులు బులెటిన్‌ను విడుదల చేశారు.

# 'సంజీవని'తో.. డోలీ మోతలకు చెక్



○ చంద్రబాబు దార్శికతతో డోలీ నుంచి అంబులెన్స్ దిశగా గిరిజన ప్రాంతాల ప్రస్థానం

○ రహదారుల అభివృద్ధితో అత్యవసర వైద్య సేవలకు మెరుగైన చేరువ

○ డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు, ఆంధ్రప్రదేశ్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** మారుమూల గిరిజన ప్రాంతాల్లో అత్యవసర వైద్యం కోసం రోగులను డోలీలపై మోసుకెళ్లాల్సిన పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రహదారులు, రవాణా, వైద్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ అన్నారు.

గిరిజన ప్రాంతాలకు రహదారి సౌకర్యం, అత్యవసర వైద్య రవాణా, ఆరోగ్య కేంద్రాలు అందుబాటులోకి వస్తే డోలీలపై ఆధారపడే పరిస్థితులను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ దిశగా 'సంజీవని' వంటి కార్యక్రమాలు అత్యవసర వైద్య సేవలను మారుమూల ప్రాంతాలకు చేరువ చేయడంలో కీలకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

"గిరిజన ప్రాంతాల్లో ఒక కుటుంబానికి అత్యవసర వైద్యం అవసరమైనప్పుడు ఆసుపత్రి దూరం ఒక్కటే సమస్య కాదు. రోగిని ఎంత వేగంగా ఆసుపత్రికి తరలించగలమన్నదే ప్రాణాలను కాపాడటంలో కీలకం. అందుకే రహదారి, అంబులెన్స్, వైద్య కేంద్రం-ఈ మూడు వ్యవస్థలు సమన్వయంతో పనిచేయాలి" అని డా. నరహరి వరప్రసాద్ అన్నారు. 2014- 19 మధ్య కాలంలో లోకేష్ బాబు పంచాయతీ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి గా కొన్ని వేల కిలోమీటర్లు రోడ్లు వేశారని అన్నారు.

**గిరిజన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి**

2019-24 మధ్య గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, రహదారులు, వైద్య సేవల పరిస్థితి అత్యంత దారుణంగా తయారయ్యాయని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో రహదారి కనెక్టివిటీ, ఆరోగ్య సేవలు, విద్య, తాగునీరు వంటి ప్రాథమిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. "గిరిజనుల జీవన ప్రమాణాలను పెంచాలంటే గ్రామానికి రహదారి, విద్యార్థికి నాణ్యమైన విద్య, రోగికి సకాలంలో వైద్యం, అత్యవసర సమయంలో అంబులెన్స్ చేరుకునే రవాణా వ్యవస్థ అవసరం. అభివృద్ధి అంటే కేవలం భవనాలు నిర్మించడం కాదు.. అత్యవసర సమయంలో ప్రజలకు సేవలు ఎంత వేగంగా అందుతున్నాయన్నదే అసలు కొలమానం" అని ఆయన పేర్కొన్నారు.

**కాగ్ నివేదికలోనూ ఆరోగ్య మౌలిక వసతుల లోటుపాట్లు**

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్య మౌలిక సదుపాయాలు, వైద్య సేవలపై కాగ్ నిర్వహించిన పనితీరు ఆడిట్‌లో నిధులు, మౌలిక వసతులు, మానవ వనరులు, మందులు, పరికరాలు, అత్యవసర వైద్య సేవలను పరిశీలించింది. అలాగే 2021-22లో ట్రైబల్ సబ్ ప్లాన్ కు సంబంధించిన రూ.129.58 కోట్ల కేంద్ర వాటా ల్యాప్స్ అయినట్లు కాగ్ నివేదికలో నమోదైంది. గిరిజన సంక్షేమానికి కేటాయించిన నిధులను సకాలంలో, పూర్తిస్థాయిలో వినియోగించడంపై మరింత కఠినమైన పర్యవేక్షణ అవసరమని డా. నరహరి వరప్రసాద్ అన్నారు. కాగ్ ప్రజారోగ్య ఆడిట్ ప్రకారం గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అవసరమైన పీ. హెచ్. సీ లతో పోలిస్తే కొరత కూడా నమోదైంది. ఈ నేపథ్యంలో మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. "గిరిజనుల కోసం కేటాయించిన ప్రతి రూపాయి వారికే చేరాలి. నిధులు అందుబాటులో ఉండి కూడా సకాలంలో వినియోగించకపోతే చివరికి నష్టపోయేది గిరిజన కుటుంబాలే. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పారదర్శకత, పర్యవేక్షణతో నిధుల వినియోగం జరగాలి" అని ఆయన అన్నారు.

**హెల్త్ వాలంటీర్ల వ్యవస్థను బలోపేతం చేయాలి**

మారుమూల గిరిజన గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలను మరింత చేరువ చేసేందుకు హెల్త్ వాలంటీర్ల వంటి వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వైద్య సిబ్బంది కొరత, అత్యవసర రవాణా సమస్యలు, ఆరోగ్య కేంద్రాలకు దూరం వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా సమగ్ర ప్రణాళికతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రతి గిరిజన కుటుంబానికి అవసరమైన సమయంలో ప్రాథమిక వైద్యం, అత్యవసర రవాణా అందేలా వ్యవస్థను రూపొందించాలన్నారు.

**డోలీ నుంచి అంబులెన్స్ వరకు.. ఇదే అభివృద్ధికి కొలమానం:** గత వైసీపీ ప్రభుత్వం గిరిజనులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసింది. వారి ప్రాథమిక హక్కులైన రహదారి, వైద్యం, విద్య, తాగునీటిపై గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదు. ఐదేళ్ల పాలనలో పరిష్కరించాల్సిన సమస్యలను అలాగే వదిలేయడం వల్లే నేడు అనేక ప్రాంతాల్లో డోలీలపై రోగులను తరలించే దుస్థితి కనిపిస్తోందని నరహరి ప్రసాద్ వైసీపీ పాలనను దుయ్యబట్టారు.

"గిరిజన ప్రాంతాల అభివృద్ధిని ప్రకటనలతో కాకుండా ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పుతో కొలవాలి. గర్భిణిని సకాలంలో ఆసుపత్రికి తీసుకెళ్లగలుగుతున్నామా ? ప్రమాద బాధితుడికి వెంటనే అంబులెన్స్ అందుతున్నదా? విద్యార్థి రహదారి సౌకర్యంతో పాఠశాలకు చేరుతున్నాడా? ప్రతి గ్రామానికి అన్ని కాలాల్లో రహదారి ఉందా? అనే ప్రశ్నలకు సమాధానం రావాలి. డోలీ నుంచి అంబులెన్స్ దిశగా గిరిజన ప్రాంతాలను తీసుకెళ్లడం, ప్రతి గ్రామానికి రహదారి కల్పించడం, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఆరోగ్య సేవలు అందించడం-ఇదే నిజమైన గిరిజన అభివృద్ధికి కొలమానం. ఆ దిశగా చంద్రబాబు నాయుడి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గణనీయమైన ప్రగతి సాధిస్తోందని అన్నారు. గతంలో మిగిలిపోయిన మౌలిక వసతుల లోటుపాట్లను సరిదిద్దుతూ గిరిజన ప్రాంతాలకు శాశ్వత పరిష్కారాలు చూపాల్సిన అవసరం ఉంది" అని డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ అన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467